RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

'5 బిలియన్ డాలర్లు

## చెల్లించాల్సిందే

లేకుంటే పరువు నష్టం దావా వేస్తా'

బీబీసీకి డొనాల్డ్ ట్రంప్ అల్టిమేటం



2వ పే.



2వ పే.

## ఐరాసాలో

సంస్కరణలు చేయాలి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :48 | ఆదివారం 16 నవంబర్ 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



జూబ్లీహిల్స్‌లో గెలుపుతో స్థానిక ఎన్నికలకు

# కాంగ్రెస్ అధిష్టానం పచ్చజెండా

- అదే ఆత్మవిశ్వాసాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలంటూ దిశానిర్దేశం
- సమష్టితత్వంతో స్థానికంలోనూ పాగావేయాలని సూచన
- పార్టీపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్దేశం
- కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ఖర్గే, కేసీలతో సీఎం, డిప్యూటీ సీఎం, టీపీసీసీ చీఫ్ భేటీ
- ఎమ్మెల్యేగా గెలిచిన నవీన్ యాదవ్‌కు అభినందనలు
- రేపటి కేబినెట్ భేటీలో స్థానిక ఎన్నికలపై నిర్ణయం

స్థానిక సంస్థల్లోనూ వ్యవహరించాల్సిన తీరుపై రాష్ట్రస్థాయిలో సమగ్ర చర్చ జరిపి, మంత్రివర్గంలోనూ చర్చించి అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా ఎన్నికల తేదీలపై తుది నిర్ణయం తీసుకోవాలని అగ్రనేతలు స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ భేటీల్లో స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ముఖ్యంగా రిజర్వేషన్ల అమలుపై కీలక చర్చ జరిగినట్లు తెలిసింది. పార్టీ హామీ ఇచ్చినట్లు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తూనే.. పార్టీ పరంగా వాటిని అమలు చేసే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది.

**జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో సమష్టి పోరాటం ద్వారా పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించుకున్నందుకు రాష్ట్ర నేతలను రాహుల్, మల్లికార్జున ఖర్గే ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలో ప్రభుత్వానికి రెఫరెండంగా భావించిన ఈ ఎన్నికలో విజయం సాధించడం పార్టీకి శుభపరిణామంగా నేతలు అభివర్ణించారు. జూబ్లీహిల్స్ గెలుపు ఇచ్చిన ఆత్మవిశ్వాసాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని, ఇదే ఉత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొని ఘన విజయం సాధించాలని అధిష్టానం దిశానిర్దేశం చేసినట్లు**

**దిల్లీ: ,మనసాక్షి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం సాధించిన నవీన్‌యాదవ్‌ను, ఆయన విజయానికి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కృషి చేసిన పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జునఖర్గే అభినందించారు. శనివారం నవీన్‌కుమార్‌ను వెంటబెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లు... లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీవేణుగోపాల్‌లను కలిశారు. వారికి పార్టీ అభ్యర్థి సాధించిన ఘనవిజయం, అందుకోసం నాయకులు, శ్రేణులు శ్రమించిన తీరును వివరించారు. ఈ సందర్భంగా అగ్రనేతలంతా ముందు రాబోయే అన్ని ఎన్నికల్లోనూ ఇదే తరహా విజయాన్ని సొంతం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. మల్లికార్జున ఖర్గేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్. చిత్రంలో నవీన్‌యాదవ్, భట్టి  అనంతరం విలేకర్లతో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ... "జూబ్లీహిల్స్‌లో వచ్చిన తీర్పు రాష్ట్రంలో రెండేళ్లుగా సాగుతున్న ప్రజాపాలనపై ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారన్న సందేశాన్ని ఇచ్చింది. ఇదే ఉత్సాహంతో రాబోయే జీహెచ్‌ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలన్న అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలు వచ్చే మంత్రిమండలి సమావేశంలో చర్చించి... నిర్ణయం తీసుకుంటారు.



బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా

# ప్రసిద్ధి

- బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు
- అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
- కుల రాజకీయాలను తిరస్కరించింది
- సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

క్షేత్రస్థాయిలో పనిచేయకనే

# భారత రాష్ట్ర సమితి ఓటమి

మోసం చేయడం హరీశ్‌రావు నైజం కేటీఆర్ సోషల్ మీడియా వీడి బయటకు రావాలి: కవిత



**హైదరాబాద్:,మనసాక్షి:** ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలొదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్విట్ పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా.. మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు. జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్ నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకొవాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకీపారేశారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు.. హరీష్ రావు..రైతుల్ని కూడా బలిపశువును చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ను మార్చారని ఎద్దేవా చేశారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టిందని కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు తప్పిదాల వల్ల.. కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు బీడు బారిపోతున్నాయన్నారు.



2వ పే.

## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి

మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం



2వ పే.

- అంచనాలకు మించి పెట్టుబడుల వెల్లువ
- పారిశ్రామికవేత్తలను ఆకట్టుకోవడంలో సఫలం
- సక్సెస్ వెనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర కృషి

## జెరెమీ జుర్గెన్స్‌తో మంత్రి లోకేశ్ భేటీ

## అనుమతి ఉన్న బెట్టింగ్?

యాప్ అని ప్రచారం చేశాను

సినీ నటుడు రానా దగ్గుబాటి వెల్లడి

బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో సిట్ విచారణ



**హైదరాబాద్:,మనసాక్షి:** హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో సినీ నటుడు రానా దగ్గుబాటి సిట్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేసింది. ఇవాళ సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం వచ్చారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారులు ప్రశ్నించారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో రానాను దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారులు పలు కోణాల్లో ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. అనుమతి ఉన్న యాప్ అని తెలిశాకే ప్రచారం చేశానట్లు రానా అధికారులకు చెప్పినట్లు తెలిపారు. ఆ యాప్ గురించి తన న్యాయ బృందం విచారణ చేసిందని వెల్లడించారు. దీనిపై సీఐడీ అధికారులకు పూర్తిగా వివరించినట్లు పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రముఖ సినీతారలు, సెలబ్రిటీలు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు పోలీస్?స్టేషన్?లలో కేసులు నమోదయ్యాయి. దీంతో వాటి విచారణకు తెలంగాణ సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు

# ఉగ్రకుట్ర కాదు

అనుకోకుండా జరిగిన ప్రమాదమే

జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి

ప్రమాదంపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హెూంశాఖ



శ్రీనగర్ ,మనసాక్షి:శ్రీనగర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన భారీ పేలుడు ఉగ్రవాదుల దాడి కాదని.. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగిందని జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ విస్ఫోటనం సంభవించిందని.. ఈ ఘటనలో తొమ్మిది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారని తెలిపారు. మరోవైపు పీపుల్స్-యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. కానీ డీజీపీ మాత్రం ఇది అబద్ధం అని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుతీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మరణించగా.. 29 మంది గాయపడ్డారు. భారీ పేలుడు కారణంగా ఈ ఘటన వెనుక ఉగ్ర కుట్ర ఉండవచ్చు అనే ఊహాగానాలు వ్యాపించాయి. అయితే ఈ ఊహాగానాలను జమ్మూ కాశ్మీర్ డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) నలిన్ ప్రభావత్ పూర్తిగా తోసిపుచ్చారు. డీజీపీ నలిన్ ప్రభావత్ మీడియాతో మాట్లాడుతూ.. "ఈ పేలుడు ఉగ్రవాదులు చేసిన దాడి కాదు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగింది" అని స్పష్టం చేశారు. పేలుడుకు సంబంధించిన పరిస్థితులను, దర్యాప్తు వివరాలను ఆయన మీడియాకు వివరించారు.నౌగామ్ పోలీస్ స్టేషన్‌లోని అధికారులు ఇటీవల హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఛేదించిన ఉగ్ర మాడ్యూల్‌కు సంబంధించిన కీలకమైన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో ఉన్న ఈ పేలుడు పదార్థాల నుంచి ఫోరెన్సిక్ పరీక్షల కోసం శాంపిల్స్ (నమూనాలు) తీస్తున్న సమయంలోనే ఊహించని విధంగా భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ప్రమాదంలో పోలీస్ స్టేషన్ భవనం దెబ్బతినడమే కాకుండా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, ఫోరెన్సిక్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.

# బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

## బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు
## అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
## కుల రాజకీయాలను తిరస్కరించింది
## సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ



నర్మదా: వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

# '5 బిలియన్ డాలర్లు చెల్లించాల్సిందే



న్యూఢిల్లీ: ప్రముఖ అంతర్జాతీయ వార్తా ప్రసార సంస్థ బీబీసీ తనకు క్షమాపణలు చెప్పినా ఆ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. బీబీసీపై బిలియన్ నుంచి 5 బిలియన్ల డాలర్ల వరకు పరువు నష్టం దావా వేయనున్నట్లు ట్రంప్ వెల్లడించారు. వచ్చే వారం కేసు వేయనున్నట్లు చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ ఎయిర్?ఫోర్స్? వన్?లో మాట్లాడుతూ, బీబీసీ ఇప్పటికే తనకు క్షమాపణ చెప్పింది కానీ పరిహారం చెల్లించడానికి నిరాకరించిందన్నారు. అందుకే వచ్చే వారం పరువు నష్టం దావా వేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.మేము బీబీసీ మీద దావా వేస్తాం. మేము వారిపై 1-5 బిలియన్ డాలర్ల మేర దావా వేస్తాం. బహుశా వచ్చే వారం ఎప్పుడైనా ఈ దావా వేస్తాం. మనం అలానే చేయాలి. ఎందుకంటే వారు మోసం చేశారు. నా నోటి నుంచి వచ్చిన పదాలను మార్చారు. తప్పుడు అర్థం వచ్చేలా దాన్ని పబ్లిష్ చేశారు. చివరకు అది ఎడిటింగ్ లోపం చెప్పి క్షమాపణలు అడిగారు. కానీ నాకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించడానికి నిరాకరించారు. అందుకే వారిపై దావా వేయాలని ఆలోచిస్తున్నా. ఈ విషయంపై త్వరలోనే బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో మాట్లాడుతానని అన్నారు. బీబీసీ తప్పుగా ఎడిట్? చేసిన క్లిప్?ను ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పి, పరిహారం చెల్లించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గతంలోనే ట్రంప్ న్యాయవాదులు హెచ్చరించారు. ఇందుకోసం శుక్రవారం రాత్రి 10 గంటల వరకు గడువు ఇచ్చారు.ట్రంప్? 2021 జనవరి 6న ఓ ప్రసంగం చేశారు. అందులో అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'ఫైట్? లైక్ హెల్?' అని చెప్పారు. కానీ బీబీసీ ఆ మాటలను తప్పు అర్థం వచ్చేలా మార్చింది. డొనాల్డ్? ట్రంప్ హింసాత్మక చర్యలకు ప్రత్యక్షంగా పిలుపునిచ్చారు అనే తప్పుడు అభిప్రాయం కలిగేలా చేసింది. దీనితో వివాదం చెలరేగింది.చివరకు బీబీసీ తన తప్పును ఒప్పుకుంది. ఆ తప్పుడు ఎపిసోడ్?ను ఉపసంహరించుకున్నట్లు బీబీసీ తెలిపింది. ఆ తరువాత బీబీసీ డైరెక్టర్? జనరల్? టిమ్ డేవి, న్యూస్ చీఫ్? డెబోరా టర్నెస్? రాజీనామాలు చేయాల్సి వచ్చింది. చివరికి బీబీసీ ఛైర్మన్ సమీర్ షా క్షమాపణలు చెబుతూ వైట్?హౌస్?కు వ్యక్తిగతంగా లేఖ పంపారు. బీబీసీ న్యాయవాదులు ట్రంప్ న్యాయబృందాన్ని కూడా సంప్రదించారు. అయితే తప్పు చేసినందుకు క్షమాపణలు చెప్పిన బీబీసీ, పరువు నష్టం దావాకు ఆస్కారం లేదని తేల్చిచెప్పింది. దీనితో ట్రంప్?నకు చిర్రెత్తుకు వచ్చింది. 'బీబీసీ ప్రజలను మోసం చేసిందంటూ' ధ్వజమెత్తారు. పరువు నష్టం దావా వేయకపోతే, ఇతరుల విషయంలోనూ వార్తా సంస్థలు ఇలానే ప్రవర్తించే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు.ట్రంప్ దావా వేస్తామని చెప్పినప్పటికీ కొన్ని చట్టపరమైన అడ్డంకులు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. యూకేలో పరువు నష్టం కేసు దాఖలు చేయడానికి ఇప్పటికే గడువు ముగిసింది. ఎందుకంటే సదరు డాక్యుమెంటరీ ప్రసారం అయ్యి ఒక ఏడాది గడిచిపోయింది. పైగా యూకేలో పెద్ద మొత్తంలో (1-5 బిలియన్ డాలర్లు) పరిహారం అందించడం చాలా అరుదు. పైగా బీబీసీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీ వల్ల తన పరువుకు నష్టం కలిగిందని నిర్ధరించడం చాలా కష్టం అని నిపుణులు చెబుతున్నారు.

# 3 రోజుల్లో రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో విశాఖ సాగర తీరం సరికొత్త చరిత్రను లిఖించింది. రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన 30వ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి అద్భుత విజయం సాధించింది. రాష్ట్రానికి పెట్టుబడుల సునామీని తీసుకొచ్చింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో ఏకంగా రూ.13,25,716 కోట్ల విలువైన పెట్టుబడులపై ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 16,31,188 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.వాస్తవానికి ఈ సదస్సును రెండు రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం మొదట భావించింది. సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేసింది. అయితే, పారిశ్రామికవేత్తల నుంచి అనూహ్య స్పందన రావడంతో సదస్సును మరో రోజు పొడిగించాల్సి వచ్చింది. పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ సంస్థలు భారీగా తరలిరావడంతో అంచనాలను మించి ఏకంగా 30 శాతం అధికంగా, అంటే రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ప్రభుత్వ వర్గాల్లోనూ కొత్త ఉత్సాహాన్ని నింపింది.కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. క్రమం తప్పకుండా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశాలు నిర్వహిస్తూ పరిశ్రమలకు శరవేగంగా అనుమతులు మంజూరు చేశారు. దీనికి కొనసాగింపుగా, రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి స్వయంగా సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలను సదస్సుకు ఆహ్వానించారు. ఈ కృషి ఫలించి భాగస్వామ్య సదస్సు రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేసింది.మూడు రోజుల పాటు జరిగిన ఈ పెట్టుబడుల మేళాలో సింహభాగం ఒప్పందాలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే జరగడం విశేషం. మొత్తం 123 ఎంఓయూల ద్వారా రూ.7,63,210 కోట్ల పెట్టుబడులు సీఎం సమక్షంలోనే ఖరారయ్యాయి. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా ఇతర మంత్రులు కూడా తమ వంతు కృషి చేసి 490 ఎంఓయూల ద్వారా రూ.5,62,506 కోట్ల పెట్టుబడులను సాధించారు. సదస్సులో తొలి రోజు రూ.3.65 లక్షల కోట్లు, రెండో రోజు రూ.3.49 లక్షల కోట్లు, చివరి రోజు రూ.48,430 కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి.ఈ సదస్సు ద్వారా మొత్తం 12 కీలక రంగాల్లోకి పెట్టుబడుల ప్రవాహం రానుంది. ఇందులో ఇంధన, పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాలు అత్యధిక పెట్టుబడులను ఆకర్షించాయి. మొత్తం మీద, విశాఖ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వానికి లభించిన గొప్ప విజయంగా నిలుస్తోంది. ఈ ఒప్పందాలు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలిస్తే రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రం మారడంతో పాటు, నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# ఐరాసాలో సంస్కరణలు చేయాలి



న్యూఢిల్లీ: ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హోదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి ఛైర్ హోదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతామండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు.



# విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

హైదరాబాద్:విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు. గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే..

గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు.

# కూరగాయల సాగుకు ప్రోత్సాహం

హైదరాబాద్: రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ.24,000 వరకూ ఉంటాయి. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ.9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు%-%విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. సిద్దిపేట ములుగు, హైదరాబాద్ జీడిమెట్లలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నర్సరీలు ఈ ప్రాజెక్ట్ కోసం నాట్లు సిద్ధం చేస్తున్నాయి. రైతులకు అవసరమైన విత్తనాలను కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుంది. రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తి పెంచి మార్కెట్లలో ధరలను స్థిరంగా ఉంచేందుకు ఈ ప్రోత్సాహక పథకం కీలకమవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది.

# రోడ్డు ప్రమాదంలో
## కూతురు మృతి, తండ్రికి గాయాలు

వెల్దండ నవంబర్ 15, మన సాక్షి :



వెల్దండ మండలంలోని చెర్కూరు గేటు సమీపంలో హైదరాబాద్ -శ్రీశైలం జాతీయ రహదారిపై శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనం డీసీఎం ఢీకొన్న సంఘటనలో బాలిక (13) అక్కడికక్కడే మృతి చెందింది. తండ్రి మరో కూతురు తీవ్ర గాయాల పాలయ్యారు.స్థానికులు అంబులెన్స్ లో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వంగూరు మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన సురేష్ యాదవ్ హైదరాబాద్ నుండి నర్సంపల్లి గ్రామానికి బైక్ పై వెళుతుండగా చెరుకూరు -పెద్దపూర్ సమీపంలో డీసీఎం వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కూతురు అక్కడికక్కడే మరణించింది . ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు అంబులెన్స్ సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో హైదరాబాద్ కు వెలుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రమాద స్థలానికి చేరుకొని పరిశీలించారు.అవసరమైన చర్యలు తీసుకోని గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## 2027లో ఓడిస్తామంటూ
# కొత్త కథలు

పాట్నా: బిహార్ ఎన్నికల ఫలితాల అనంతరం సమాజ్?వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఆయన, తమను 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు చెబుతున్నారంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేయగా, ఉత్తర్?ప్రదేశ్?లో ఎన్నికలు మరో రెండేళ్ల సమయం ఉన్నా ఇప్పటి నుంచే అక్కడ రాజకీయాలు వేడెక్కుతున్నట్లు కనిపిస్తున్నాయి.లఖ్?నవూలోని అధికార వ్యవస్థకు పోటీగా కొంతమంది నాయకులు ఇప్పుడు సంస్థల పేర్లు మార్చడానికే పోటీ పడుతున్నారని అఖిలేశ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల సంఘాన్ని కూడా అధికార పార్టీ శాఖలా మార్చేశారన్న భావన ప్రజల్లో పెరుగుతోందని పరోక్షంగా అన్నారు. పేర్లు ప్రస్తావించకపోయినా, ఇటీవల ఉత్తర్?ప్రదేశ్ ఎన్నికల్లో ప్రజాభిమానాన్ని కోల్పోయిన నాయకులే ఇప్పుడు తిరిగి రాబోయే విజయాల కథలు రాస్తున్నారని ఆయన దుయ్యబట్టారు."లఖ్?నవూలో పేర్లు మార్చడంలో పోటీ పెరిగిపోయింది. ఇప్పుడు ఎన్నికల సంఘానికీ వికాస్ అని పేరు పెట్టేశారట! గత ఎన్నికల్లో ఓడిపోయినవాళ్లు 24లో మేమే ఓడించాం. 27లో మేమే తొలగిస్తాం, సొంత పీడీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అంటూ కొత్త కథలు చెబుతున్నారు" అని అఖిలేశ్ పోస్ట్ చేశారు. ఇదే వ్యాఖ్యను ఆయన ఇటీవల జరిగిన ఒక బహిరంగ సభలో కూడా పునరుద్ఘాటించారు."ఫైజాబాద్ పేరును మార్చినట్టు, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా వికాస్ అని పిలుస్తున్నారు. కానీ ప్రజలు మోసపోరు. '24లో వారిని ఓడించాం 27లో మరింత బలంగా ఎదుగుతాం.

## జెరెమీ జుర్గెన్స్‌తో మంత్రి లోకేశ్ భేటీ

విశాఖపట్టణం:ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, సైబర్‌సెక్యూరిటీ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరం - డబ్ల్యూఈఎఫ్) సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. విశాఖపట్నంలో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను, భవిష్యత్ ప్రణాళికలను ఆయన వివరించారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "2070 నాటికి కర్బన ఉద్గార రహిత దేశంగా మారాలన్న భారత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరాలు రెట్టింపు కానున్న నేపథ్యంలో, పునరుత్పాదక ఇంధన వనరులపై ఆధారపడటం అత్యవసరం. మేము మార్పు కోసం వేచి చూడటం లేదు, మార్పును ముందుండి నడిపిస్తున్నాం. రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్నదే మా సంకల్పం" అని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30 శాతం వాటాను ఏపీ నుంచే అందించాలని ధ్యేయంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇవి కేవలం గణాంకాలు కావని, రాష్ట్ర విద్యుత్ భద్రతకు, ఆర్థిక ప్రగతికి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆయన వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్‌సెక్యూరిటీ జాతీయ భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి లోకేశ్ అన్నారు. "అక్టోబర్ 2023 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య కాలంలోనే భారతదేశంలో 369 మిలియన్లకు పైగా సైబర్ దాడులు నమోదయ్యాయి. 2033 నాటికి ప్రపంచవ్యాప్తంగా సైబర్ దాడుల వల్ల కలిగే నష్టం 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఇది అత్యంత ఆందోళనకరమైన విషయం. ఈ దాడులు కీలక మౌలిక సదుపాయాలకు, ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పుగా మారతాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వేగంగా ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పరిశ్రమలు, రవాణా, విద్యుత్ వంటి కీలక రంగాలకు పటిష్టమైన సైబర్ భద్రత కల్పించడం అత్యంత ప్రాధాన్యతాంశమని లోకేశ్ పేర్కొన్నారు.

# మన చిన్న కమ్మ ఎక్కడ?

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సును ప్రస్తావిస్తూ ఆయనపై సోషల్ మీడియా వేదికగా సెటైర్లు వేశారు.తన అధికారిక ఎక్స్ ఖాతాలో అంబటి రాంబాబు నేడు ఓ పోస్ట్ పెట్టారు. "విశాఖపట్నంలో ఆర్భాటంగా జరిగిన సమ్మిట్‌లో మన చిన్న కమ్మ కల్యాణ్ గారు కనిపించలేదేంటబ్బా! అని ఆయన ప్రశ్నించారు. ఈ ట్వీట్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో పాటు పవన్ కల్యాణ్‌ను కూడా ఆయన ట్యాగ్ చేశారు. ప్రస్తుతం అంబటి చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు కూటమి ప్రభుత్వంపై వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో తమ అధినేత జగన్మోహన్ రెడ్డి విశాఖను బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్‌తో పోటీపడే నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారని గుర్తుచేశారు. కానీ కూటమి నేతలు అధోగతి పాలుచేస్తున్నారని వ్యాఖ్యానించారు.

# గాంధీ ఆశయ సాధనకు యువత ముందుకు రావాలి

## ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి





**ఖమ్మం,నవంబర్,15. మనసాక్షి:**

ఖమ్మం స్థానిక భక్త రామదాస్ కళాక్షేత్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వందేమాతరం,150 కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల యుగేందర్ పాల్గొన్నారు .

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్ మరియు గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షుడు సంజయ్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ 1156 విగ్రహాల ప్రదర్శన మరియు 156 చరకల ప్రదర్శన నిర్వహించి , ఖమ్మం జిల్లా కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలను సత్కరించారు . భారతదేశ స్వతంత్రం మరియు వందేమాతర గీతం విశిష్టతను తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు .

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు రామసయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ నేటి యువకులే రేపటి పౌరులు భారతదేశానికి అతి శక్తివంతమైన యువశక్తి ఉందని అన్నారు . యువత సరైన మార్గంలో మహాత్మా గాంధీ సూచించిన విధంగా సత్యం న్యాయం ధర్మం పాటిస్తూ చెడు అలవాట్లకు బానిసలు కాకుండా దేశ అభివృద్ధికి దోహదపడాలని యువతకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ తన అభిప్రాయంలో ఈ దేశం నుండి బ్రిటిష్ వాళ్ళని పారితోలితే మనకు స్వతంత్రం వచ్చినట్టు కాదు వారు మనకి అలవర్చినటువంటి బ్రిటిష్ సంస్కృతిని ప్రారంభోలినాడే అసలైన భారత దేశ స్వతంత్రం వచ్చిందని తెలిపినట్టుగానే నేడు మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తు వినియోగించాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకురాలు విజయబాయి , మహిళా సభ్యురాలు శ్రీ లక్ష్మీ , గాంధీ సంస్థల చైర్మన్ దున్న రాజేందర్ రెడ్డి వైస్ చైర్మన్ యానాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కన్వీనర్ గాంధారి ప్రభాకర్ , ఆర్గనైజేషన్ సెక్రటరీ మెరుగు మధు , ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ , పాలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిరణ్ కుమార్ , వైరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ , సత్తుపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ , గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవళిక , ఉపాధ్యక్షులు వెరమా రెడ్డి పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ఆమనగల్లు నవంబర్ 15 మనసాక్షి:**

సీఎంఆర్ఎఫ్ నిది నిరు పేదలకు ఎంతగానో తోడ్పడుతుందని బాబా అన్నారు.ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని తొమ్మిదవ వార్డు బీసీ కాలనీకి చెందిన బాదావత్ లలితకు సీఎం సహాయనిధి నుంచి రూ.42000 వేలు మంజూరయ్యాయి.స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబా శనివారము తన నివాసంలో లబ్ధిదారుడికి అందజేశారు.

## రాఘవేందర్ కు ఉస్మానియా డాక్టరేట్

**శంకర్‌పల్లి: నవంబర్ 15: (మన సాక్షి):**



శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వెర్తి గ్రామానికి చెందిన కావలి రాఘవేందర్ తెలుగు సాహిత్యంలో చేసిన విస్తృతమైన పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రతిష్ఠాత్మక డాక్టరేట్ (పీహెచ్ డీ) పట్టాను ప్రకటించింది. శనివారం హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం ఈ మేరకు అధికారికంగా ప్రకటించింది. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య సూర్యాధనంజయ్ పర్యవేక్షణలో కావలి రాఘవేందర్ "సాహిత్య చరిత్రలు – తెలంగాణ సాహిత్యం" అనే అంశంపై పరిశోధన చేశారు. డాక్టరేట్ పట్టా సాధించిన సందర్భంగా కావలి రాఘవేందర్ కి అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, సాహితీవేత్తలు, బంధువులు, గ్రామస్థులు ప్రశంసలు, అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ కి వినతి



**ఆమనగల్లు నవంబర్ 15 మన సాక్షి:**

ఆమనగల్లు మున్సిపాలిటీ నవ చైతన్య కాలనీ 5వ వార్డులో కుక్కల బెడద ఎక్కువగా ఉండడంతో శనివారము పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ శంకర్ నాయక్ కి పెయింటింగ్ అసోసియేషన్స్ అధ్యక్షులు వస్పుల మహేష్ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారితో మాట్లాడుతూ కుక్కల దాడిలో పలువురు కాలనీ వాసులు గాయపడ్డారని వివిధ పనుల నిమిత్తం వెళ్తున్న సుమారు ఐదుగురీ బాటసారులపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచా యని తెలుపుతు పట్టణ కేంద్రం లో కుక్కలు స్వైర విహారం చేస్తూ దాడులకు పాల్పడు తున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వస్పుల క్రిష్ణ,లు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ కు మంత్రిగా అవకాశం కల్పించాలి

**నాచారం, నవంబర్15, మన సాక్షి:**



జనాభాలో సగానికి పైగా ఉన్నటువంటి బీసీలకు అదే తరహాలో మంత్రి వర్గ విస్తరణలో స్థానం కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మంత్రివర్గంలో కేవలం ముగ్గురు మాత్రమే బీసీలు ఉన్నారని జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బలహీనవర్గాల ముద్దుబిడ్డ స్థానికుడు విద్యావంతుడు యువకుడు అయినటువంటి నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందాడని ఆయనకు మంత్రివర్గంలో స్థానం కల్పించడం వల్ల బీసీ కుల సంఘాలతో పాటు యువత కూడా హర్షిస్తారని బీసీ జేఏసీ గా మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నామని లింగం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగా శ్రీనివాస్, బీసీ నాయకులు గూడూరు భాస్కర్, పానుగంటి విజయ్ తదితరులు ఉన్నారు.

## మైసిగండి మైసమ్మను దర్శించుకున్న సీ ఎం సోదరుడు

**ఆమనగల్లు నవంబర్ 15 మనసాక్షి:**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరులు ఎనుముల కృష్ణ రెడ్డి శనివారము మైసిగండి మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిత్ర మండలి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ అలీ తలకొండ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ ఎనుముల కిష్టారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సింగర్ అసుర పాల్గొన్నారు.

## రైతు రత్న అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**ఆర్మూర్, నవంబర్15, మన సాక్షి**



నిజామాబాద్ జిల్లా తెలంగాణ వ్యవసాయ అధికారులు సంగం అధ్యక్షులు రాంబాబు నవంబర్ 20న చివరి తేది అని తెలిపారు. ఏషియన్ పీజీపీఆర్ సొసైటీ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ మరియు తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఈ సంవత్సరం "రైతు రత్న అవార్డులు అందజేయనున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా తెలంగాణ వ్యవసాయ అధికారుల సంగం అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ సుస్థిర, సేంద్రీయ, వినూతన వ్యవసాయ విధానాలను అనుసరించి విశిష్ట సేవలు అందిస్తున్న రైతులు మరియు మహిళా రైతులను ఈ అవార్డుల ద్వారా సత్కరించనున్నారు. మహా కిసాన్ మేళా సందర్భంగా డిసెంబర్ 3–4 తేదీల్లో హైదరాబాద్‌లోని అవార్డులు ప్రధానం చేయబడతాయి అని. రైతుల ఎంపికను తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ నిర్వహించనుంది అని తెలిపారు. అర్హులైన రైతులు తమ దరఖాస్తులను సంబంధిత మండల వ్యవసాయ అధికారులకు లేదా నిజామాబాదు జిల్లా తెలంగాణ వ్యవసాయ అధికారులక సంఘ ప్రతినిధులకు ఈ నెల 20 లోగా సమర్పించాలని కోరారు. మరిన్ని వివరాలకు రాష్ట్ర నాయకులు మహేందర్ 8977752450 జిల్లా అధ్యక్షులు రాంబాబు 8977752269 కార్యదర్శి నర్సయ్య 8977752449 మరియు సభ్యులు, సాయి కృష్ణ 8977752386 వైష్ణవ్ 8977752406 సంప్రదిచాలని కోరారు.

## గ్రంథాలయలు విజ్ఞాన బాండాగారాలు

**నారాయణపేట టౌన్, నవంబర్ 15 మనసాక్షి :-**



గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయం శాంతికి దేవాలయమని ప్రతిఒక్కరు పుస్తకపఠనం అలవర్చుకోవాలని లైబ్రేరియాన్ శిల్ప, రామ్మోహన్ లు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా గ్రంథాలయంలో శనివారం పాఠశాల ల విద్యార్థులకు పుస్తక ప్రదర్శన నిర్వహించారు.

## ఫిల్టర్ ఇసుక తయారీ కేంద్రాలు కూల్చివేత

**ఆమనగల్లు నవంబర్ 15 మనసాక్షి:**



ఆమనగల్లు మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామ శివారులోని గ్రామానికి చెందిన పర్వతాలు శ్రీశైలం లు అక్రమంగా నిర్వహిస్తున్న ఇసుక ఫిల్టర్ బెడ్లను రెవెన్యూ పోలీసు అధికారులు సంయుక్తంగా శనివారము దాడులు నిర్వహించి కూల్చి వేసినట్లు ఆమనగల్లు ఎస్సై బి.వెంకటేష్ తెలిపారు. వ్యవసాయ పొలాల్లోంచి మట్టిని తరలిస్తూ అక్రమంగా ఇసుక ఫిల్టర్ల ద్వారా కృత్రిమ ఇసుకను తయారు చేస్తున్నారని ఫిర్యాదు మేరకు రెవెన్యూ పోలీసు అధికారులు ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్సై బి వెంకటేష్ మాట్లాడుతూఫిల్టర్ ఇసుక తయారీ అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ ఇసుకను తయారి చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తూ కృతిమ ఇసుక తయారికి పాల్పడుతున్న పర్వతాలు శ్రీశైలం లను అరెస్టు చేసి బైండోవర్ చేయనున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి

**ఆమనగల్లు నవంబర్ 15 మనసాక్షి:**



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతుకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని వాటిని సద్వినియోగ పరుచుకోవాలని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ అన్నారు. శనివారము ముద్విన్ గ్రామంలోని సింగల్ విండో కౌంటర్ వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ గంప వెంకటేష్ తో కలిసి ఏఎంసీ చైర్మన్ యాట గీత నరసింహ, సింగల్ విండో వైస్ చైర్మన్ డి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, చేగూరి వెంకటేష్, బేరి వెంకటయ్య, మాజీ ప్రజా ప్రతి నిధులు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులు లచ్చి రామ్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, బిక్య నాయక్, శ్రీనివాస్, గోపాల్, మహేష్ యాదవ్, సురేందర్ రెడ్డి, రాజు, పొట్టి శ్రీను, మహేష్, ముత్యాలు, గోపాల్, జంగిలయ్య,జంగయ్య యాదవ్, జివిజి యువజన సంఘం అధ్యక్షుడు సతీష్, ప్రశాంత్, పవన్, నరసింహ, గోపాల్, సింగల్ విండో సీఈవో దేవేందర్ పాల్గొన్నారు.

## పోలీసులు క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి

**నారాయణపేట టౌన్, నవంబర్ 15 మనసాక్షి :-**



జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో శనివారం వీక్లీ పరేడ్ ను ఆర్ ఐ నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల నుండి మొత్తం 140 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పరేడ్‌లో భాగంగా వెపన్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ఆయుధాలపై పట్టుపై నిర్వహించారు. సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. పోలీస్ అధికారి బాధ్యతతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై లు వెంకటేశ్వర్లు, రమేష్, విజయ్, రాజా శేఖర్, ఆర్ ఎస్సై లు శివశంకర్, మద్దయ్య, శివ శంకర్, శిరీష్, శ్వేత జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వేంకటేశ్వర ఆలయంలో కార్తీక ఏకాదశి వేడుకలు

**మేడ్చల్ మల్కాజిగిరి, నవంబర్ 15 మన సాక్షి**



అలంకారాలకు నిలయం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయలోని అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు కార్తీక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నుదుటన ధరించే తిరుణామాన్ని అద్భుతంగా అలంకరించుకొని నేటి శనివారం భక్తులను అనుగ్రహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈఓ ఏబి రవీందర్ రెడ్డి, క్లర్క్ సంద్ర సుధాకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## చదువుల పండుగ కార్యక్రమానికి కొనసాగించాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**నారాయణపేట టౌన్, నవంబర్ 15 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లాలో చదువుల పండగ కార్యక్రమం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంచిత్ గంగ్వార్ తో కలిసి కలెక్టర్ ఛాంబర్ లో విద్యాశాఖ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల మార్కులు తల్లిదండ్రులకు తెలిసేలా చేయడానికి ఎస్ఎంఎస్ ద్వారా ప్రతిభ తెలిసేలా సాఫ్ట్వేర్ డెవలప్ చేయాలన్నారు. ప్రతి విద్యార్థి అపర్ సంఖ్య పెంచాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పిటిఎం ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ట్రైని కలెక్టర్ ప్రణయ్, ఆర్డీఓ రాంచందర్, డిప్యూటీ కలెక్టర్ ట్రైని శ్రీరామ్ ప్రణీత్, ఫణిరాజ్ డిప్యూటీ కలెక్టర్ ట్రైని, డిపిఓ సుధాకర్ రెడ్డి, రాజేష్ కుమార్, యాద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**రామసముద్రం,నవంబర్ 15,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రాజంపేట ప్రభుత్వం ఆసుపత్రి ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నా నియోజకవర్గం ఇంచార్జి జగన్మోహన్ రాజు ఆయన మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొనీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని రాష్ట్ర గౌరవాన్ని పెంపొందించాలని రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో టిడిపి నాయకులు, అధికారులు, కార్యకర్తలతో కలిసి పరిశుభ్రం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛంద డేగా ప్రకటించిందని, అటు అధికారులతో పాటు ఇటు నాయకులు ప్రజలు కూడా స్వచ్ఛ్ ఆంధ్రలో భాగంగా తమ పరిసరాల్లో ఎటువంటి అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకుంటే మనం ఆరోగ్యంగా ఉండటంతో పాటు రాష్ట్రానికి కూడా మంచి పేరు వస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, రూరల్ అధ్యక్షుడు మేడికొండ రవి నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మున్సిపల్ టిడిపి ఫ్లోర్ లీడర్ తుపాకుల అశోక్, గుణకల చిన్న, హాస్పిటల్ సూపరెన్టెంట్ నాగేశ్వర రాజు, డాక్టర్ అనిల్, హాస్పిటల్స్ సిబ్బంది, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటేశ్వర్ల నాయుడు, కొల్లి రెడ్డయ్య నాయుడు,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,కళాధర్, సురేంద్ర నాయుడు, సతీష్ రాజు, రమణ రాజు, పాండురాజు, తేజాల ఆనంద్, పోలీ శివకుమార్ పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకు అనుమతులు మంజూరు చేయాలి

**నారాయణపేట టౌన్, నవంబర్ 15 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. ఎస్సీ 12, ఎస్ టి 4, పీహెచ్సీ 1 లకు పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు డిఐపిసి కమిటీ లో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం లింగేశ్వర్ గౌడ్, ఐ.పి.ఓ.నర్సింగ్ రావు, ఎల్ .డి ఎం విజయ్ కుమార్ సీటిఓ ప్రవీణ్ కుమార్ , యం . నరేశ్ అసిస్టెంట్ హైడ్రాలాజిస్ట్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, విద్యుత్ ఎస్సీ వెంకటరమణ, ఎస్ఆర్ఓ కృష్ణ గౌడ్, సాయి తేజ రెడ్డి ఇరిగేషన్ ఈ ఈ బ్రహ్మానంద , కృష్ణ గౌడ్, డిపిఓ సుధాకర్ రెడ్డి, లేబర్ శాఖ తిలక్ పాల్గొన్నారు.

# సవరప్ప మరణంపై పున విచారణ జరపాలి



**నారాయణపేట టౌన్, నవంబర్ 15 మనసాక్షి :-**

నారాయణపేట పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ మారుతి ముదిరాజ్ తండ్రి ప్రముఖ వ్యాపారవేత్త భక్తుల సవరప్ప మృతిపై సమగ్ర పున విచారణ జరిపి ఆకుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్, పట్టణ అధ్యకుడు మిర్చి వెంకటయ్య, మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మెన్ కోణంగేరి హనుమంతు, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్, గోపాల్ శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ ను కలిసి విన్నవించారు

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**నారాయణపేట టౌన్, నవంబర్ 15 మనసాక్షి :**



నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పక్ పల్లి గ్రామ శివారులో శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో కుళ్లిపోయిన గుర్తు తెలియని శవంను గుర్తించినట్లు రూరల్ ఎస్సై రాముడు తెలిపారు. ప్రాథమిక పరిశీలనలో, మృతుని వయస్సు 30 నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉండవచ్చని, మరణించి సుమారు 10 నుండి 15 రోజులు అయి ఉండవచ్చని ఎస్ఐ తెలిపారు. మృతుని శరీరంపై ఎటువంటి గుర్తింపు వస్తువులు లేదా ఆధారాలు లభించకపోవడంతో, మృతుని వివరాలు తెలియరాలేదు. దీనికి సంబంధించి సమాచారం తెలిసిన వారు వెంటనే ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని పేట రూరల్ ఎస్సై రాముడు తెలిపారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు రూరల్ ఎస్ఐ 8712670417, సీఐ నారాయణపేట 8712670383 సంప్రదించాలని ఎస్సై తెలిపారు. శవం గుర్తింపు, మరణానికి గల కారణాలపై నారాయణపేట రూరల్ పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# రామాలయ నిర్మాణం కోసం భూమిపూజ

**ఆర్మూర్, నవంబర్:15, మన సాక్షి**



ఆలూర్ మండలంలోని కల్లేడి గ్రామంలో రామాలయ కమిటీ, గ్రామ వీడీసీ ఆధ్వర్యంలో స్వయంభూ ఏకశిల రామాలయ నిర్మాణానికి శనివారం భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పలుగుట్ట మంగి రాములు మహారాజ్ ప్రధానంగా నిర్వహించారు. కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు, ఆయుర్వేద వైద్యులు బాలరాజ్, గోపి, రమేష్, నాగేష్, ప్రళయ్ తేజ్, అనిల్, నవీన్, సత్యనారాయణ, గ్రామ వీడీసీ సభ్యులు రాజు, గంగాధర్, పెద్ద గంగారాం పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కొడంగల్ , నవంబర్ 15, మన సాక్షి**



కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం పరిధిలోగల దేవర్ పసల్వాద్. రైతు వేదికలో వరి కొనుగోలు వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పి ఎస్ సి ఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట రాములు మాట్లాడుతూ, ప్రభుత్వం కేటాయించిన మద్దతు దార 2389 రూపాయలు, ఏ గ్రేట్ రకం బి గ్రేడ్ రకం2369 రూపాయలు . రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపిసి సెంటర్లలో ధాన్యా నీ అమ్ముకోవాలని, రైతులు దళారులను నమ్మి మోసపోదని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఏఈఓ నిఖిల్ కుమార్ ,మాజీ సర్పంచ్ వెంకట రాములు, మాజీ ఉప సర్పంచ్ సోమయ్య, గ్రామ అధ్యక్షుడు కూర రాజు, శామప్ప, బిజెపి తాలూకా కన్వీనర్ నర్సింలు, వెంకటేష్, సాయిలు , పిఎసిఎస్ వెంకటేష్, శివ కుమార్ రెడ్డి , ఇస్మాయిల్, మైనుద్దీన్, వెంకటేష్, వెంకటప్ప, పాండు, గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు శాశ్వత పరిష్కారం



**శేరిలింగంపల్లి 15 నవంబర్ మన సాక్షి**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాధవ హిల్స్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులు వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే గాంధీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యను వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో మాధవ హిల్స్ కాలనీ వాసులు శ్రీనివాస్, వెంకటేష్,రమేష్,చందు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ స్పెషల్ డ్రైవ్

**శేరిలింగంపల్లి 15 నవంబర్ మన సాక్షి**



సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ప్రత్యేక డ్రైవ్లో భాగంగా ఐదుగురు ట్రాన్స్జెండర్లు, 22 మంది సెక్స్ వర్కర్లను అదుపులోకి తీసుకున్నారు. 3 పిటా కేసుల్లో 04 బాధితులను రక్షించగా, 08 మంది నిందితులను అరెస్టు చేశారు. సైబరాబాద్ షీ టీమ్స్ ఈ వారంలో మొత్తం 140 డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించాయి. పబ్లిక్ ప్రదేశాల్లో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన 87 మందిని ప్రత్యక్షంగా అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 82 కేసులు పెట్టీ కేసులు బుక్ చేశారు. మిగిలిన వారిని కౌన్సెలింగ్ ఇచ్చారు. అలాగే మహిళా బాధితుల నుంచి వివిధ మార్గాల ద్వారా వచ్చిన 14 ఫిర్యాదులను షీ టీమ్స్ స్వీకరించాయి. ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్స్ ద్వారా భార్యా భర్తల మధ్య కుటుంబ వివాదాల్లో 28 కుటుంబాలను మళ్లీ కలపడానికి కృషి చేశారు.

# ప్రత్యేక లోక్ అదాలత్ లో రాజీమార్గం

**నారాయణపేట టౌన్, నవంబర్ 15 మనసాక్షి :-**

తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఉన్న నారాయణపేట, కోస్గి న్యాయస్థానాల్లో రాజీమార్గం ద్వారా 2030 కేసులు పరిష్కరించడం జరిగింది జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వానికి 5,80,000/- వేల ఆదాయం వచ్చిందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని వారు మళ్లీ రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ కూడా ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి అండ్ సెక్రటరీ డి ఎల్ ఎస్ ఏ వింధ్య నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి మనోజ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో



**మాడుగులపల్లి,నవంబర్ 15,మన సాక్షి:**

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల మాడుగులపల్లి మండలం తోపుచర్ల హై స్కూల్ నందు సిడిపిఓ ఆదేశానుసారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీగల్ ఆఫీసర్ వెంకన్న మాట్లాడుతూ కిశోర బాలబాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, బాల్య వివాహం చేస్తే అందుకు శిక్షలు జరిమానాలు గురించి తెలియజేయడం జరిగింది. పిల్లలకు అక్రమ దత్తత , శిశు విక్రయాలు, భ్రున హత్యలకు పాల్పడితే శిక్షలు వాటి గురించి పిల్లలకు అవసరమయ్యే హెల్ప్ లైన్లు 1098 ,100 పిల్లలకు తెలియజేయడం జరిగింది గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పర్సనల్ హైజిన్ గురించి పోషకాహారం గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ జె నాగమణి, జి లక్ష్మి, హై స్కూల్ హెచ్ఎం అరుణ కుమారి, హై స్కూల్ టీచర్స్, ఎండి జాఫర్.సాయికుమార్, డి స్వాతి, వి శ్రీనివాసులు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రమేష్, రమణి,ఆశ్రిత ఎన్జీవో కవిత , అంగన్వాడీ టీచర్లు చంద్రకళ,లలిత, తిరుపతమ్మ, బాల బాలికలు పాల్గొన్నారు.

# విజయ్‌కి బెస్ట్ గ్యాస్ట్రాలజిస్ట్ అవార్డు

**మహబూబాబాద్ , నవంబర్ 15, మన సాక్షి**



మహబూబాబాద్, ఖమ్మం పట్టణాలలో గ్యాస్ట్రాలజిస్ట్ వైద్య సేవలు అందిస్తున్న చిన్నగూడూరు గ్రామానికి చెందిన డాక్టర్ రాంపెల్లి విజయ గౌడ్ ఉత్తమ గ్యాస్ట్రాలజిస్ట్ అవార్డుకు ఎంపికయ్యారు. గ్యాస్ట్రాలజిస్ట్ విభాగంలో విశిష్ట సేవలు అందించినందుకు ఇస్టా మీడియా సంస్థ వారు బెస్ట్ గ్యాస్ట్రాలజిస్ట్ అవార్డుకు డాక్టర్ రాంపెల్లి విజయ్ గౌడ్ ని ఎంపి చేశారు. దీంతో హైదరాబాద్ లో శనివారం జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో డాక్టర్ రాంపెల్లి విజయ్ గౌడ్ ను ఘనంగా సన్మానించి, బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నరు. ఈ సందర్భంగా గ్రామస్తులు, హాస్పటల్ సిబ్బంది. ఆయనను అభినందించారు.

# రాజీయే రాజ మార్గం

**అందోలు, నవంబర్ 15, మన సాక్షి:**



రాజీయే రాజ మార్గమని చిన్న చిన్న తగాదాలు లోక్ అదాలత్ లో వ రి ష్క రి ం చ ు కో వా ల ని జోగిపేట జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు. శనివారం జోగిపేట కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ లో 182 కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, కోర్టుల్లో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కేసులను పరస్పర రాజీ ద్వారా త్వరితగతిన పరిష్కరించుకునే వేదికగా లోక్ అదాలత్ పనిచేస్తోందన్నారు. భూ వివాదాలు, ఆస్తి పంచాయితీలు, డబ్బు వసూలు కేసులు, మోటార్ ప్రమాద పరిహార దావాలు, బ్యాంకు రుణ బకాయిలు లోక్ అదాలత్ లో పరిష్కారం అయ్యే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏ పీపి స్వాతి గౌడ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రారెడ్డి , న్యాయవాదులు కరీం వర్మ , లింగమయ్య, నవీన్, సాయి సీఐ రవీందర్ , జోగిపేట, వట్ పల్లి ఎస్ ఐ లు పాల్గొన్నారు.

# కంగ్టిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కంగ్టి నవంబర్ 15, మన సాక్షి:**

సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కంగ్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99లో పదో తరగతి చదివిన బసవ ప్రదీప్ ఫంక్షన్ హాల్లో శనివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితఆగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. అనంతరం అనాటి ఉపాధ్యాయులు అంజయ్య ,మన్మథ కిషోర్, కృష్ణమా చార్యులు,శ్రీనివాస్, కటకం నర్సింలు, భూమయ్య, మారుతి, నాగభూషణం, పూర్వ విద్యార్థులు శాలువా కప్పి పూలమాలతో పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్, శ్రీనివాస్, కృష్ణ, కిషన్, మైనుద్దీన్, జలీల్ రుస్తుం, రాఘవేంద్రరావు, శివానంద్, షేక్ జలిల్,సంగీత, లావణ్య, శ్రీవాణి, భారతి, అనిత, సావిత్రి, మంగళ, పూర్వ విద్యార్థులు ఉన్నారు.

# యువత రోడ్డు ప్రమాదాల నుండి రక్షించుకోవాలి

**తుంగతుర్తి,నవంబర్ 15,మన సాక్షి:**




తుంగతుర్తి మండల పరిధిలోని జూనియర్ కళాశాల విద్యార్థులతో ఎన్ ఎస్ సి ఐ అనుబంధ సంఘాల విద్యార్థి నాయకులతో ప్రమాదాల సమయంలో రోడ్డు భద్రతపై వాహనదారులు ప్రజలు విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అధ్యక్షులు అభినయ్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గోరుకొప్పుల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన ర్యాలీలో పాల్గొని విద్యార్థులకు తుంగతుర్తి మెయిన్ సెంటర్ లో పట్టణ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన ర్యాలీతో అవగాహన కల్పించారు.18 సంవత్సరాలు దాటని పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని చట్టరీత్యా నేరమని ఎన్నోసార్లు పోలీస్ శాఖ వారు పత్రికలలో టీవీలలో ప్రతినిత్యం వచ్చినప్పటికీ 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని ఇచ్చినట్లయితే చట్టరీత్యా నేరమని తెలిసినప్పటికీ మన జిల్లాలో వాహనాలతో ఎంతోమంది విద్యార్థులు ప్రమాదాలలో గాయాల పాలు కావడం చనిపోవడం రోజు చూస్తేనే ఉన్నాము అయినప్పటికీవేగం వద్దు ప్రాణం ము ద్దు అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజమోహన్ అధ్యాపకులు లెక్చలర్లు పుల్లయ్య. గణేష్.సంచిదాన్. ఎన్ ఎస్ యు ఐ.మండల అధ్యక్షులు సిగ.నరేష్ గౌడ్ పసుపులేటి అశోక్ యాదవ్ షేక్ వలి చింతకుంట్ల హరీష్ మరికంటి వెంకటేష్ బొంకూర్ రంజిత్ ప్రకాష్ అక్బర్ పవన్ జటంగి మహేందర్ అబ్దుల్ శ్రీకాంత్ మహేష్ వీరితో పాటు జూనియర్ కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాత పంచాయతీల పరిష్కారానికే లోక్ అదాలత్

**అర్వపల్లి,నవంబర్ 15,మన సాక్షి:**



చిన్న చిన్న సమస్యలు, మనస్పర్ధలతో పోలీస్ స్టేషన్ లో కేసులు పెట్టుకుని కోర్టులు, పెద్దమనుషులు, పోలీస్ స్టేషన్లో, చుట్టూ తిరగకుండా లోక్ అదాలత్ ద్వారా రాజి చేసుకుంటే , రాజీమార్గం రాజా మార్గమని, అర్వపల్లి ఎస్ఐ ఈట సైదులు అన్నారు.సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈనెల 15న వేలాది కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకున్నట్లు తెలిసింది. శనివారం తుంగతుర్తి కోర్టు ఆవరణలో అర్వపల్లి మండలానికి సంబంధించిన అన్నదమ్ములు, దావుల రాములు, దా వుల గోపాలు, సంబంధించిన కేసులను రాజీ మార్గంలో పరిష్కరించినట్లు తెలిపారు. ఇరుపక్షాల వారు కలిసి మెలిసి ఉండాలని అన్నారు.కేసులు, కోర్టుల, ద్వారా సమయం డబ్బులు వృధా అవుతాయని, ప్రజలు గమనించాలని అన్నారు, గ్రామ పెద్దమనుషులు భైరబోయిన మహారాజు, పోలీస్ సిబ్బంది సుధీర్, గోపన్న, రవి నాయక్ పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో

**చిట్యాల,నవంబర్ 15,మన సాక్షి:**



నల్గొండ జిల్లా చిట్యాల మండలం వనిపాకాల గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల యందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో బాల్యవివాహాలు అక్రమ రవాణా తదితర అంశాల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సునీత పాల్గొన్నారు ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు ఆగడం లేదని చుట్టుపక్కల ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్టు తెలిస్తే 100, 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి ఆషిత సంస్థకు సంబంధించిన శోభారాణి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే ఆడపిల్లలకు వివాహం చేయాలని అలా కాకుండా బాల్య వివాహాలు చేయడం వలన ఆడపిల్లల జీవితం శారీరకంగా మానసికంగా అర్ధాంతరంగా నిలిచిపోతుందని అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం చేసినట్లయితే రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ సైదులు, అంగన్వాడి టీచర్ మేడి జానకమ్మ, వివో పద్మ ఆశా వర్కర్లు లక్ష్మి, నీరజ స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి మాజీ సర్పంచ్ సహాయం



**తుర్కపల్లి, నవంబర్ 15,మన సాక్షి:**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన పోతరాజు లింగయ్య అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబానికి మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేశం ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**అర్వపల్లి,నవంబర్ 15,మన సాక్షి:**



1991 నుండి నేటి వరకు అనేక ఉద్యమాలకు ఊపిరి పోసింది, చదువు వెలుగు సాక్షరతా ఉద్యమం ద్వారా ఐదు వేల మంది కళాకారులను భాగస్వామ్యం చేసి వయోజనులకు విద్యను అందించడంలో ప్రజానాట్యమండలి కి ఉందని ఆ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న అన్నారు, జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణను శనివారం అర్వపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు.ఈనెల 18న తుంగతుర్తి లో జరిగే డివిజన్ మహాసభలను, డిసెంబర్ 4 5 తారీఖున సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు బూర్గుల ప్రభాకర్, పిడమర్తి అశోక్ ప్రజానాట్య మండలి పూర్వ నాయకులు ఈదుర వీర పాపయ్య, శ్రీను , యాదగిరి ,వెంకటేశ్వర్లు, నజీర్ ,మల్లయ్య పాల్గొన్నారు.

## పిల్లలమర్రిలో భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన

**సూర్యాపేట రూరల్,నవంబర్ 15, మన సాక్షి:**



సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో నెలకొని ఉన్న చారిత్రాత్మక శివాలయాలైన ఎరకేశ్వర స్వామి, నామేశ్వర స్వామి దేవాలయాల్లో కార్తీక మాసోత్సవాల్లో భాగంగా శనివారం లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా పంచామృతలతో స్వామివారికి రుద్రాభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు చేసిన తర్వాత వంశపారంపర్య అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ, సాయి శర్మలు భక్తులకు తీరిక ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శివ అయ్యప్ప ఆంజనేయ స్వామి దీక్ష స్వాములు భజనలు చేశారు.

## డిఎంహెచ్ఓగా డాక్టర్ వెంకట రమణ బాధ్యతలు

**సూర్యాపేట,నవంబర్ 15,మన సాక్షి:**



జిల్లా నూతన వైద్య,ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ పెండెం వెంకట రమణ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఖమ్మం జిల్లాలో ప్రోగ్రాం అధికారిగా చేసి పదోన్నతి పై సూర్యాపేట జిల్లాకు రావటం జరిగినది. ప్రోగ్రాం అధికారులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యాలయ అధికారులుసిబ్బంది పరిచయ కార్యక్రమము చేశారు...

## నేడు ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరం

**తుంగతుర్తి,నవంబర్ 15, మన సాక్షి:**




తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో ఆదివారం ఉదయం 9 గంటలకు ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరం ప్రారంభించడం జరుగుతుందని మండల లైన్స్ క్లబ్ అధ్యక్షులు పోలవరపు సంతోష్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా జోన్ జిఎం టి. జోన్.గుడుపూరు వెంకటేశ్వరరావు . ముఖ్యఅతిథిగా పాల్గొని తుంగతుర్తి మండలం లోని గొట్టిపర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరం పెట్టడం జరుగుతుంది కావున గొట్టిపర్తి గ్రామ పరిధిలోని పలు గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లైన్స్ కంటి హాస్పిటల్ సూర్యాపేట వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతున్నది కావున ప్రజలు సకాలంలో వచ్చి కంటి పరీక్షలను చూయించుకొని ఉచిత ఆపరేషన్ సౌకర్యం కూడా ఉన్నది కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు ఈ కార్యక్రమంలో పులుసు వెంకన్న గౌడ్ గుండ గాని రాముగౌడ్ రవీందర్ రెడ్డి లతా రెడ్డి కేతిరెడ్డి పద్మ రాజ్ కుమార్ రెడ్డి స్ఫూర్తి క్లబ్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు

**చింతపల్లి.నవంబర్ 15,మన సాక్షి:**



సాధారణ ప్రజలకు చేరువలో, తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఈ రోజుల్లో అత్యంత అవసరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శనివారం హైదరాబాద్, రాగన్నగూడలో నూతనంగా స్థాపించబడిన ఎ. వి. ఎస్.మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలోవారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యంతో, వైద్య సిబ్బందితోసమావేశమై మాట్లాడారు. ముఖ్యంగా దేవరకొండ ..ప్రాంతము నుండి సాధారణ ప్రజలలు అధిక సంకియ్య లో గ్రామీణ ప్రాంతాలతో పాటు, నగర పరిసర ప్రాంతాల ప్రజలు కూడా మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఛైర్మన్, డైరెక్టర్లు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవే జమాతే ఇస్లామీ సంస్థ లక్ష్యం




**నల్లగొండ,నవంబర్ 15,మన సాక్షి:**

సమాజసేవే లక్ష్యంగా జమాతే ఇస్లామిక్ సంస్థ లక్ష్యమని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షుడు అజారుద్దీన్ అన్నారు. పట్టణంలోని రేడియన్స్ పాఠశాలలో శనివారం జరిగిన సంస్థ క్యాబినెట్ మీటింగ్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవాసుల్లో సోదర భావం పెంపొందించుటకు తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. బీద ముస్లింలు ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం అభ్యున్నతి తమ సంస్థ పాటుపడుతుందని అన్నారు. మానవులుగా సంఘ సేవ చేసే ఆలోచన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ మజీద్. పట్టణ అధ్యక్షుడు ఎస్.కె ఖతార్ రహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**అర్వపల్లి,నవంబర్ 15,మన సాక్షి:**



మూసి పరివాహక ప్రాంతాల నుండి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల తాసిల్దార్ బి శ్రీకాంత్ అన్నారు. శనివారం మన ఇసుక మన వాహనం పేరుతో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అర్వపల్లి మండల పరిధి నుండి నాగారం మండల పరిధి వరకు ప్రతి ట్రాక్టర్లు చెక్ చేయడంతో నాగారం మండల పరిధిలోని ఆరు ట్రాక్టర్లు సరైన అనుమతి పత్రాలు లేకపోవడంతో వాటిని నాగారం పోలీస్ స్టేషన్ కు పంపించినట్లు తెలిపారు. భారీ వర్షాలు నేపథ్యంలో ఇసుక రీచ్ లకు వెళ్లే దారి తెగిపోవడంతో రెండు నెలల నుండి మన ఇసుక మన వాహనం ఆన్ లైన్ పనిచేయలేదని అన్నారు.అప్పటినుండి ఇప్పటివరకు 1200 ట్రాక్టర్ ట్రిప్పులు పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. శనివారం నుండి మన ఇసుక మన వాహనం ఆన్ లైన్ కార్యక్రమం ద్వారా మొదట ప్రభుత్వ నిర్ణయించిన ఇందిరమ్మ ఇండ్ల కు ఇసుకను పంపిస్తాట్లు తెలిపారు. తర్వాత పెండింగ్లో ఉన్న 1200 మంది లబ్ధిదారులకు ఇసుకలు సరఫరా చేస్తామని అన్నారు. ఆ తర్వాతనే కొత్తగా దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేసి చిక్కుల్లో పడవద్దని డాక్టర్ యజమానులను ఆదేశించారు.

## రైతులు పత్తి కొనుగోలకు స్లాట్ బుక్ చేసుకోవాలి

**అడవిదేవులపల్లి,నవంబర్ 15,మన సాక్షి:**



మండలంలోని కొత్త నందికొండ గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని జి సరిత పత్తిని కపాస్ కిసాన్ వ్యాప్ ద్వారా స్లాట్ ఎలా బుక్ చేసుకోవాలని స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి పంట సాగు చేసిన రైతులకు తమ పత్తి పంటలను కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొనుటకు కపాస్ కిసాన్ వ్యాప్ లో ముందుగా స్లాట్ బుక్ చేసుకోవాలని అన్నారు.రైతులు ఏ రోజు ఏ టైం కు పత్తిని తీసుకువెళ్లాలనుకున్నారో ముందుగా స్లాట్ బుక్ చేసుకొని తీసుకువెళ్లాలన్నారు.ఒకవేళ స్లాట్ బుక్ చేసుకొని సమయానికి వెళ్లలేకపోతే స్లాట్ రద్దు చేసుకోవచ్చన్నారు.ఈనెల 15,16వ తేదీలలో ప్లాట్ బుక్ చేసుకొనుటకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని అన్నారు.ఏఈఓ వద్ద పత్తి పంట నమోదు అయి కూడా స్లాట్ బుక్ కాకపోతే రైతులు వారి యొక్క మొబైల్ నెంబర్ ను సంబంధిత ఏఈఓ వద్ద అప్డేట్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రావుల నరేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

**పెన్ పహాడ్,నవంబర్ 15,మన సాక్షి:**



మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరమైన నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని పెన్ పహాడ్ మండల అభివృద్ధి అధికారి జానయ్య అన్నారు.శనివారం మండలంలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసినారు, ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారికి వర్షాకాలంలో మధ్యాహ్న భోజనం తయారు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, శుభ్రతను పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏజెన్సీ వారికి పలు సూచనలు చేసినారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గీతా రాణి, ప్రధానోపాధ్యాయులు రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ చాలీసా లక్ష గల పారాయణం

నల్లగొండ,నవంబర్ 15,మన సాక్షి.



హనుమాన్ చాలీసా పారాయణం 13 సంకల్పాలతో ప్రారంభించారని గీత విజన్ ఫౌండర్ స్థిత ప్రజ్ఞానంద సరస్వతి స్వామీజీ తెలిపారు. హిందూ సనాతన ధర్మాన్ని విభజించినాగార్జున పడగొట్టాలని చూస్తున్నారని అన్నారు. నాగార్జున కళాశాల మైదానంలో హనుమాన్ చాలీసా లక్ష గల పారాయణం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్ చాలీసా లక్ష గళ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమాన్, అయ్యప్ప, శివ, భవాని, గోవింద తదితర మాలదారులతో పాటు పట్టణ ప్రజలు కాషాయ వస్త్రాలను ధరించి,పెద్ద సంఖ్యలో పాల్గొని, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థిత ప్రజ్ఞానంద సరస్వతి స్వామీజీ మాట్లాడుతూ హిందువులు కలిసి ఉంటేనే నిలబడతామని, విడిపోతే పడిపోతామని,ఇది హిందువులందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. గోవులను హింసించి దాని మాంసాన్ని విక్రయిస్తున్నారని, గోవు లేకపోతే ఊరు లేదని,ఊరు లేకపోతే దేశమే లేదని, దేశం లేకపోతే విశ్వమే లేదని,దీనిని దృష్టిలో ఉంచుకొని గోసంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.విశ్వకళ్యాణం,శాంతి కోసం హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గో రక్షణ, గో సేవ ఆధారంగా విశ్వకళ్యాణం జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ జి,విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బోయినపల్లి నరసింహమూర్తి, హైందవ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు షేడింబి ప్రసాద్, హనుమాన్ దీక్ష వ్యవస్థాపకులు జయరాం గురుస్వామి, హనుమాన్ చాలీసా లక్ష గళ పారాయణం అధ్యక్షులు మాడిశెట్టి వెంకటయ్య, ఉపాధ్యక్షులు బల్లెం యాదగిరి, ఉంద్యాల ప్రకాష్ రెడ్డి, ఆర్గనైజర్ చర్లపల్లి అశోక్, ప్రధాన కార్యదర్శులు బజరంగ్దళ్ నరసింహం, సురాకారపు యాదగిరి గౌడ్, కోశాధికారి కర్నాటి యాదగిరి, కార్యదర్శులు ఎలిజాల శంకర్, టంగుటూరి నరేష్, వీరమల్ల ప్రభాకర్, సోషల్ మీడియా ప్రముఖ్ పాలకూరి నరసింహ, హనుమాన్ శక్తి జాగరణ సమితి కి చెందిన రాయప్రోలు మురళీకృష్ణ, అశోక్ గురుస్వామి, ఆమంచి రాజలింగము, నేతి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ

రామసముద్రం,నవంబర్ 15,మన సాక్షి:



అన్నమయ్య జిల్లా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనికీ నిత్యం రోగులకు వైద్యసిబ్బంది అందు బాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించి వైద్యులతో చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడారు. ఆసుపత్రిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వైద్యులకు చమర్తి సూచించారు. సిబ్బంది వివరాలు, వైద్యుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఓపికి ఎంతమంది వస్తున్నారని అని ఆరా తీశారు. అదేవిధంగా వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించే ప్రసక్తే లేదని చమర్తి హెచ్చరించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని, డయాలసిస్ సెంటర్, ఆసుపత్రిలో వసతులు బాగా ఉండాలని పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్..!



మిర్యాలగూడ, నవంబర్ 15, మన సాక్షి :

మిర్యాలగూడ మున్సిపాలిటీ వ్యాప్తంగా ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ శనివారం నిర్వహించారు. ప్రతి నెల 2 శనివారాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించనున్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఈ డ్రైవ్‌లో పాల్గొన్నారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్యకలాపాలను వివిధ ప్రదేశాలలో పరిశీలించారు. రాజీవ్ చౌక్ నుండి నాగార్జున సాగర్ రహదారి (పట్టణ సరిహద్దు చివర) వద్ద జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు మరియు వార్డు అధికారుల ప్రమేయంతో ప్రధాన డ్రెయిన్ల పూడికతీత, పేరుకుపోయిన చెత్తను తొలగించడం, రోడ్డు పక్కన ఊడ్చడం శుభ్రత పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ స్వేత, శానిటరీ జవాన్లు, కార్మికులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు

మిర్యాలగూడ నవంబర్ 15, మన సాక్షి :



నల్గొండ జిల్లా మిర్యాలగూడలో నందిపాడు జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. అద్దంకి - నార్కట్ పల్లి రహదారిపై ఉన్న నందిపాడు జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు గాను స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ఫ్లైఓవర్ మంజూరు చేయించారు. కాగా జాతీయ రహదారి సాంకేతిక లోపం వల్ల పనులు ఆలస్యమయ్యాయి. కాగా ఫ్లైఓవర్ నిర్మాణానికి శనివారం తిరిగి పనులు ప్రారంభమయ్యాయి. ఫ్లైఓవర్ నిర్మాణానికి మార్కింగ్ చేశారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయనున్నట్లు రహదారి అధికారులు పేర్కొన్నారు.

# పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం



దేవరకొండ,నవంబర్ 15,మన సాక్షి :

పద్మశాలీ జాతి ఉనికిని ఐక్యతను చాటిచెప్పేందుకు దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం ఆహ్వాన కరపత్రాల ఆవిష్కరణ శనివారం ఘనంగా జరిగింది. పట్టణంలోని సంఘం కాంప్లెక్స్ నందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఉప్పల శ్రీను ముఖ్య అతిథిగా పాల్గొని సంఘం సభ్యులతో కలిసి ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉప్పల శ్రీను మాట్లాడుతూ నవంబర్ 22 శనివారం రోజున జరుగనున్న ఈ ఆత్మీయ సమ్మేళనం కేవలం సమావేశం మాత్రమే కాదని పద్మశాలీల ఐకమత్యాన్ని ప్రదర్శించే వేదిక అని ఉద్ఘాటించారు. ముఖ్యంగా శ్రీశైలం దేవాలయం బోర్డు మెంబర్ అఖిల భారత పద్మశాలి అన్నసత్రం మార్గదర్శకులు చిలువేరు కాశీనాథ్ కు ఆత్మీయ సన్మానం చేయనున్నట్లు తెలిపారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో కుల బాంధవులు ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలి అన్నారు. పద్మశాలీల యొక్క ఉనికిని చాటాలి అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది అని ఆయన కుల బాంధవులకు విజ్ఞప్తి చేశారు. సంఘం గౌరవ సలహాదారులు వనం చంద్రమౌళి మాట్లాడుతూ చాలా కాలం తర్వాత ఇలాంటి సమైక్యతా కార్యక్రమం జరుగుతున్నందున పద్మశాలీలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం సభ్యులు,మహిళా యువజన విభాగం సభ్యులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గెవితిమ్మరాయ స్వామి వారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం,నవంబర్ 15,మన సాక్షి:



అన్నమయ్య జిల్లా మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని కొండపై వెలిసిన గవితిమ్మరాయ స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్ స్వామివారికి ఉదయం ఆలయ శుద్ధిచేసి పలు రకాల పుష్పములతో స్వామి వారికి అలంకరణ చేసి అర్చనలు అభిషేకలు నిర్వహించి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో మారి మ్రోగిన గెవితిమ్మరాయ స్వామి ఆలయం.

# మొలకవారిపల్లిలో ఆకట్టుకున్న కోలాట మహోత్సవం..!



మదనపల్లి, నవంబర్ 15, మన సాక్షి:

మదనపల్లి సమీపంలోని కురబలకోట మండలం అంగళ్లులో కోలాటం గజ్జె పూజ మహోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మండల వైఎస్ఆర్సిపి సాంస్కృతిక కమిటీ అధ్యక్షుడు సింగన్నగారిపల్లి ఈశ్వర్ ఆధ్వర్యంలో గురువు భవాని ప్రసాద్ వద్ద కోలాటం నేర్చుకున్నారు. గజ్జెపూజలో ఎంతో ఉత్సాహంగా ప్రదర్శించారు. రాత్రంతా ఆడి పాడి అలరించారు. కళాకారులు ప్రత్యేక దుస్తులతో ఆకట్టుకున్నారు. చిన్న పెద్ద అందరు పాల్గొని గురువు భవాని ప్రసాద్ ను సత్కరించారు. చూపరులు మంత్ర ముగ్ధులయ్యారు. సాయిబాబా, పోరెడ్డి ఎల్లారెడ్డి, శెట్టి భాను ప్రకాష్, సందీప్, రవి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇండ్లు



తుంగతుర్తి నవంబర్ 15,మన సాక్షి:

తుంగతుర్తి పట్టణంలోని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పేదవారికి అందివ్వాలని దృఢ సంకల్పంతో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యములో ప్రజా రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పేదవారికి ఇవ్వాలని దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు నడుస్తుందని ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు ప్రతి పేదవారి ఇంటికి ఉచిత కరెంటును కూడా 200 యూనిట్ల వరకు ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది . అదేవిధంగా ఉచిత బస్సు సౌకర్యాలను కూడా కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. అదేవిధంగా గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుని భార్య చనిపోయిన ఆమె చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాజీ ఎంపీటీసీ రవి పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్ఎస్ఈఐ యువజన సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైఎస్సార్ సీపీ స్టేట్ ఐటీ వింగ్ నేతగా సురేష్ రెడ్డి

మదనపల్లి, నవంబరు 15, మన సాక్షి:



నమ్మకానికి మరోసారి రాష్ట్ర స్థాయి పార్టీ పదవి లభించింది. తంబళ్లపల్లికి చెందిన ఇ. సురేష్ రెడ్డి రాష్ట్ర వైఎస్సార్ సీపీ స్టేట్ ఐటీ వింగ్ జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఇతను విద్యా వంతుడు. లండన్ లో కూడా ఉద్యోగం చేశారు. వైఎస్సార్ సీపీపై అభిమానంతో పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి నమ్మకమైన సేవలు అందిస్తూ వస్తున్నారు. ఇదివరలో తంబళ్లపల్లి మండల జేసీఎస్ ఇన్చార్జిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు మరోసారి వైఎస్ జగన్ ఆదేశాలతో రాష్ట్ర స్థాయిలో ఐటీ వింగ్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం అవుతోంది. తనపై నమ్మకంతో నియామకానికి కృషి చేసిన రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రతి సారి అండగా నిలుస్తూ వచ్చిన టీమ్ ద్వారకనాథరెడ్డి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2029లో జగనన్నను తిరిగి ముఖ్య మంత్రిగా చేయాలన్న లక్ష్యంతో కృషి చేస్తానని తెలిపారు. ఐటీ వింగ్ ద్వారా పార్టీ మరింత బలోపేతానికి సంకల్పంతో బాధ్యతలు నిర్వహిస్తానని తెలిపారు. వైఎస్సార్ సీపీ ఆలోచన, విధానాలను యువతలో విస్తృత స్థాయిలో ప్రచారం గావించడానికి అంకిత భావంతో పనిచేస్తానని తెలిపారు. పార్టీ అధిష్టానం, పెద్దిరెడ్డి కుటుంబం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. నాయకులు, కేడర్, కార్యకర్తలను కలుపుకుని ముందుకు సాగుతానని తెలిపారు.

# స్వచ్ఛ ఆంధ్ర..స్వచ్ఛ దివస్ కార్యక్రమం



రామసముద్రం,నవంబర్ 15,మన సాక్షి:

అన్నమయ్య జిల్లా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం చెంబకూరు గ్రామ పంచాయతీ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ ప్రాంగణంలోని పరిసరాలను శుభ్రం పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజ,పంచాయతీ కార్యదర్శి రెడ్డిశేఖర్,విఆర్వో రమణ, అగ్రికల్చర్ ఆఫీసర్ అహ్మద్, మహిళ పోలీస్ చందన, డిజిటల్ అసిస్టెంట్ రేవతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరీష్, వెల్ఫేర్ అసిస్టెంట్ అనూష, రంగాని వెంకటేష్,కొండప్ప,రమణ, జన, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రాములు మరణం సీపీఎం పార్టీకి తీరని లోటు

పెన్ పహాడ్,నవంబర్ 15,మన సాక్షి:

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పెన్ పహాడ్ మండలం చిదేళ్ళ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కామ్రేడ్ కొండమీది రాములు మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ అన్నారు. ఈరోజు శనివారం పెన్ పహాడ్ మండలం చిదేళ్ళ గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రాములు చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రజా సమస్యలపై పోరాటం చేయడంలో రాములు అగ్రభాగంలో ఉండేవాడని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా బ్రతికి పార్టీకి తన జీవితాన్ని త్యాగం చేశాడని అన్నారు నిరుపేద కుటుంబంలో జన్మించి ఎర్రజెండా నాయకత్వంలో ప్రజా సమస్యలపై పోరాటాలు నడిపిన కొండమీది రాములు అకాల మరణం చెందడం దురదృష్టకరమని అన్నారు వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి జిల్లా నాయకులు చినపంగి నరసయ్య సిపిఎం, మడ్డి అంజిబాబు, వీరబోయిన రవి ,మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ గుర్రం గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పీఎం జీవనజ్యోతి బీమా చెక్కుల పంపిణీ

**అడవిదేవులపల్లి,నవంబర్ 15,మన సాక్షి:**



తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ క్రాంతికుమార్ ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన స్కీమ్ ద్వారా మంజూరైన చెక్కులను శనివారం రెండు కుటుంబాలకు రెండు లక్షల చొప్పున వచ్చిన ఇన్సూరెన్సు డబ్బులను అందజేయడం జరిగింది. అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన కీసరి శ్రీనివాస్ ఈ సమత్సరం సెప్టెంబర్ లో గుండెపోటు ద్వారా మరణించటంతో బ్యాంకులో వారు చేసిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన స్కీమ్ ద్వారా వచ్చిన ఇన్సూరెన్సు డబ్బులు 2 లక్షల రూపాయలు అతని కుటుంబ సభ్యులు భార్య అయిన కీసరి సైదామ్మ కు అందజేయడం జరిగింది.అలాగే అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన మరొక ఖాతాదరుడు కోరె లక్ష్మయ్య కూడ ఈ సంవత్సరం అకాల మృతి చెందడంతో అతనికి వచ్చిన రెండు లక్షలు రూపాయలను 2 లక్షల రూపాయలు కుటుంబ సభ్యులు భార్య అయిన కోరె సైదామ్మకు చెక్కు ద్వారా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మేనేజర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ కరోనా తరువాత నుంచి ఇన్సూరెన్స్ తప్పనిసరైందని అన్నారు.కస్టమర్స్ రూ 436/- తో ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన ద్వారా 2 లక్షలు,రూ 20/- తో ప్రధానమంత్రి జీవన సురక్ష 2 లక్షలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్సు ద్వారా నలభై లక్షలు పొందే అవకాశాముందని చెప్పారు. ఈ కార్యక్రములో బ్యాంకు సిబంది అనీల్ కుమార్,డిల్లేశ్వర్,రాము, నాగరాజు, బ్యాంకు మిత్ర కె.భవాని, వివోఏ ఎస్ రవి,బ్యాంకు కస్టమర్లు పి.పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించాలి



**అర్వపల్లి,నవంబర్ 15,మన సాక్షి:**

వంట గ్యాస్ వినియోగదారులు ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేయించాలని భారత్ గ్యాస్ దుర్గ భవాని ఎంటర్ప్రైజెస్ నిర్వాహకుడు ధరావత్ రాంకిషన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సూర్యాపేట పరిధిలోని పెద్దమ్మ తల్లి దగ్గర ఉన్న దుర్గ భవాని ఎంటర్ప్రైజెస్, భారత్ గ్యాస్ ఖాతాధరలు, 14,000 మంది ఉన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు పదివేల మంది గ్యాస్ లబ్ధిదారులు ఈ కేవైసీ చేయించుకున్నారని, వారికి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ వస్తుందని అన్నారు. ఈ కేవైసీ చేయించుకొని వారికి సబ్సిడీ రూపాయలు రావని అన్నారు. జిల్లాలోని ఉజ్వల గ్యాస్, వారు, జనరల్ గ్యాస్ వారు, సిఎస్ఆర్ గ్యాస్ వినియోగదారులు అందరు కూడా ఈ కేవైసీ చేయించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఉచితంగానే చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుడు, ఆధార్ కార్డ్, గ్యాస్ మంజూరి నెంబరు, ఉంటే సరిపోతుందని అన్నారు. మీ గ్రామంలోకి మా సిబ్బంది వచ్చినప్పుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభావత్ నరేష్ నాయక్, అల్వాల రమేష్, పాల్గొన్నారు

# స్వచ్ ఆంధ్ర..స్వచ్ దివస్



**రామసముద్రం, నవంబర్ 15, మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రలో శనివారం స్వచ్ ఆంధ్ర స్వచ్ దివస్ కార్యక్రమాన్ని ఎంపిడివో లతీఫ్ ఖాన్ రామసముద్రం జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం చిట్టిబాబు,జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ చిట్టి బాబు, పంచాయతీ కార్యదర్శి మునిస్వామి నాయక్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, పంచాయతీ సెక్రటరీ మునిస్వామి నాయక్ చీపురులు చేతబట్టి పారిశు ధ్యపనులు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల,జడ్పీ హైస్కూల్ విద్యార్థులు హెచ్ ఎం చిట్టిబాబు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద మానవహారం ఏర్పడి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. వీరు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ ఎం ఈ ఓ 2ఆంజనేయులు, ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ చిట్టిబాబు,హెచ్ ఎం చిట్టిబాబు, పంచాయతీ కార్యదర్శి మునిస్వామినాయక్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పారిశుధ్య కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థిపై బ్లేడుతో దాడి.. ఆసుపత్రికి తరలింపు

చింతలపూడి: ఏలూరు జిల్లా చింతలపూడిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల(బాలురు) పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిపై గుర్తుతెలియని విద్యార్థులు బ్లేడుతో దాడి చేశారు. శుక్రవారం రాత్రి భోజనం చేసి పడుకున్న తరువాత అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. బాధతో అతడు కేకలు వేయడంతో తోటి విద్యార్థులు లేచి చూశారు. ఆ విద్యార్థి రక్తపు మడుగులో ఉన్నట్లు వారు గ్రహించారు. హాస్టల్ సిబ్బంది హుటాహుటిన బాధితుడిని చింతలపూడి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎస్సై సతీశ్‌కుమార్ ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

# లోక్ అదాలత్ లో 21 కేసులు పరిస్కారం



**ఆమనగల్లు నవంబర్ 15 మనసాక్షి:**

జాతీయ పత్యేక లోక్ అదాలత్ లో భాగంగా శనివారము పట్టణ కేంద్రంలోని ఆమనగల్లు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కాటం స్వరూప ఆధ్వర్యంలో సివిల్ క్రిమినల్ కేసులను నిర్వహించిన లోక్ అదాలత్ లో ఆమనగల్లు రక్షక భట నిలయ పరిధిలోని 21 కేసులు పరిష్కారమైనట్లు శనివారము స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపారు.ఈ సందర్భంగా కాటం స్వరూప మాట్లాడుతూ లోక్ అదాలత్ లను కక్షి దారులు వినియోగించు కోవాలని రాజీ మార్గమే రాజ మార్గమని లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని కేసుల నుండి విముక్తి పొందాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కోర్టు సూపర్డెంట్ మురళీధర్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్,ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకర్ యాదిలాల్,ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్,కోశాధికారి కొప్పు కృష్ణ, క్రీడా కార్యదర్శి శేఖర్,గ్రంథాలయ కార్యదర్శి వస్పుల మల్లేష్, న్యాయవాదులు గణేష్ గౌడ్, జగన్ గౌడ్,ఆంజనేయులు,శేఖర్, మహేశ్వర్,శ్రీనివాస్,సర్దార్ నాయక్, శ్రీశైలం,ప్రభు,రక్షక భట సిబ్బంది,కోర్టు సిబ్బంది,ఉన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా కమ్మేస్తున్న చెట్లు

**గుర్రంపోడు, నవంబర్ 15,మన సాక్షి:**



నల్గొండ -దేవరకొండ రహదారి పై గుర్రంపోడు-మల్లెపల్లి రోడ్ల పక్కన నాటిన చెట్లు కాలక్రమేణా ఏపుగా, గుబురుగా పెరగడం వల్ల వాటి కొమ్మలు రోడ్డుపైకి వ్యాపించాయి. ఇరువైపుల చెట్లు బారీగా పెరగడంతో ఎదురుగా వచ్చిన వాహనాలు కనపడకుండా ఉండటం వలన ఈ రహదారిపై చాలాసార్లు ప్రమాదం జరిగాయి.భారీ వర్షాలు, ఈదురు గాలుల కారణంగా బలహీనమైన లేదా పాత చెట్లు, కొమ్మలు విరిగి రోడ్లపై పడిపోతున్నాయి.మూల మలుపుల వద్ద చెట్లు దట్టంగా పెరగడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి.రోడ్లను విస్తరించే క్రమంలో కొన్నిసార్లు చెట్లను సరిగ్గా తొలగించకుండా మధ్యలో వదిలివేయడం వలన అవి అడ్డంకిగా మారాయి. వాహనదారులకు రోడ్డు సరిగా కనిపించకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.చెట్లు కొమ్మలు రోడ్డుపై పడినప్పుడు ట్రాఫిక్ నిలిచిపోతుంది, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుంది.చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగిలి తెగిపోవడం వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. ఈ రహదారుల శాఖ అధికారులు నిత్యం రోడ్లపై తిరుగుతూనే ఉంటారు కానీ ఇలాంటి ప్రమాదకరమైన టువంటి దట్టమైన మొక్కలు తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్టు ప్రజలు వాపోతున్నారు.అధికారులు బలహీనంగా ఉన్న, ఎండిపోయిన చెట్లను గుర్తించి వాటిని ముందుగానే తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# వాణిజ్య శాస్త్రంలో శివ కృష్ణకు డాక్టరేట్ ప్రధానం

**మిర్యాలగూడ,నవంబర్ 15, మన సాక్షి:**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, హైదరాబాద్ ఎం. శివకృష్ణకు వాణిజ్య శాస్త్రంలో డాక్టరేట్ ప్రధానం చేసిన సందర్భంగా కేఎన్ఎం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఎం. శివకృష్ణకు ఘనంగా సన్మానం చేశారు. వాణిజ్య విభాగం డీన్ ఆచార్య ఐ. ఆనంద్ పవార్ పర్యవేక్షణలో "ఎ కంపారిటివ్ స్టడీ ఆఫ్ ఆపరేషనల్ అండ్ ఫైనాన్షియల్ పెర్ఫార్మన్స్ ఆఫ్ సెలెక్ట్ పబ్లిక్ అండ్ ప్రైవేట్ సెక్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీస్ ఇన్ ఇండియా" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ ను అందించినది. శివకృష్ణ ప్రస్తుతం కె ఎన్ ఎమ్ ప్రభుత్వ కళాశాలలో సహాయ ఆచార్యునిగా మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లిరెడ్డి భీమార్జున్ రెడ్డి, సీనియర్ అధ్యాపకులు వెంకటరమణ, అకాడమిక్ కో ఆర్డినేటర్ నాగరాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రవీందర్ ఎన్ సి సి, సి టి ఓ డాక్టర్ నరేష్ గుమ్మడి, మ్యాథమెటిక్స్ లెక్చరర్ యు. నాగరేఖ రాణి, టీచింగ్, నాన్ టీచింగ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని డాక్టర్ శివకృష్ణను అభినందించారు.

# పుస్తక పఠనం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలి



**నల్లగొండ,నవంబర్ 15, మన సాక్షి:**

పుస్తక పఠనం చేయడం ద్వారా కలిగే ప్రత్యక్ష అనుభవం ఎంతో అనుభూతిని ఇస్తుందని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎం ఏ హఫీజ్ ఖాన్అన్నారు.58వ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా నేడు పుస్తక ప్రదర్శనను జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మ ప్రారంభించి, సరస్వతి చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ పాఠకులను ఉద్దేశించి ఆమెమాట్లాడుతూ, పుస్తకాలు చదువుతూ ప్రతిరోజు మన జ్ఞానాన్ని పెంచుకోవాలని ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి ఇక్కడ ఉన్న పుస్తకాలు చదవాలని, గ్రంధాలయం ఒక ఆలయం మనం అనుకుంటే ఏదైనా సాధ్యమే అనితెలిపారు, గ్రంధాలయాన్ని అన్ని విధాలుగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మ మాజీ చైర్మన్ వినోద్ రెడ్డి గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గుర్తుతెలియని అనుమానాస్పద మృతదేహం లభ్యం

## ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**సూర్యాపేట రూరల్, 15 నవంబర్, మన సాక్షి:**



సూర్యాపేట రూరల్ పరిధి టేకుమట్ల నుండి ఖమ్మం వెళ్లే జాతీయ రహదారిపై పిల్లలమర్రి శివారులో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం సూర్యాపేట రూరల్ పోలీసులు గుర్తించారు, ఈ సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సంబంధిత పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు, ఈ మృతదేహానికి సంభందించి సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కే నరసింహ తెలిపారు.మృతిదేహం యొక్క సమాచారాన్ని తెలుసుకోవడానికి స్పెషల్ పోలీస్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సంఘట స్థలాన్ని క్లూస్ టీం సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఈ మృతిదేహాన్ని ఇక్కడ ఎవరైనా పడేశారా అనే కోణంలో వ్యక్తి యొక్క వివరాలు దర్యాప్తు చేస్తున్నామని త్వరలోనే వివరాలు గుర్తిస్తాం అని ఎస్పీ అన్నారు. సూర్యాపేట డిఎస్పి, సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్స్ పనిచేస్తున్నాయని వివరించారు. మృతిదేహం ఆనవాళ్లు పురుషుని వయస్సు సుమారు 55 సంవత్సరాలు ఉంటుంది తెల్లని గలచొక్కా బ్లూ జీన్స్ వేసుకుని ఉన్నాడు, ఇలాంటి అనవాళ్లు ఉన్న వ్యక్తి కనిపించకుండా పోయి ఉన్నట్లయితే, ఈ వ్యక్తి యొక్క సమాచారం తెలిసిఉన్నట్లయితే సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఫోన్ నెంబర్ 8712686006 కు సంప్రదించాలని ఎస్పీ తెలిపారు. ఆయన వెంట సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్, క్లూస్ టీమ్ సిబ్బంది ఉన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతే రాజు



**గుర్రంపోడ్, నవంబర్ 15,మన సాక్షి:**

గుర్రంపోడు మండలం, కొప్పోలు రైతు వేదికలోపతంజలి కంపెనీ వారు ఉద్యాన శాఖ పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ సమావేశంలో పతంజలి ఆఫీసర్ ప్రకాష్ మాట్లాడుతూ "వరి , ప్రత్తి కంటే తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను పొందే పంట పామ్ ఆయిల్ అని తెలియజేశారు. ఎటువంటి దళారులు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పతంజలి కంపెనీ వారు మీ గెలలను తీసుకుంటారని తెలిపారు. ఆయిల్ పామ్ ధర ప్రతి సంవత్సరం పెరుగుతూ వస్తుందని 8,000 ఎనిమిది వేల నుండి ప్రారంభమై 20,000 ఇరవై వేల వరకు వెళ్లిందని తెలిపారు. ఆయిల్ పామ్ కి ప్రపంచ వ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉంది అని, ఇంకో పది సంవత్సరాలలో టన్ను పామ్ ఆయిల్ గెలల ధర రూ. 40,000 వరకు వెళ్తుందని, కేవలం ఈ ఒక్క పంటకే భవిష్యత్ బాగా ఉంది అని, రైతులు ఇప్పటికైనా మేల్కొని ఆయిల్ పామ్ ని నాటుకోవాలని సూచించారు.ఏడిఏ(హోలియ) సరిత మాట్లాడుతూ ఇండోనేషియా, మలేసియా నుండి పామ్ ఆయిల్ ను ప్రతి సంవత్సరం ఒక లక్ష కోట్లు ఖర్చు చేసి దిగుమతి చేసుకుంటున్నాం. రైతులు ఆయిల్ పామ్ పంటను పండించడం ద్వారా ఒక ఎకరం నుండి లక్ష నుండి లక్ష యాభైవేల రూపాయల వరకు నికర ఆదాయం పొందవచ్చని తెలిపారు. రైతులు ఈ పంటను పండించడం ద్వారా రైతులు ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని అని తెలిపారు. ఏవో మాధవ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ వేసిన మొదటి మూడు సంవత్సరాల వరకు అంతర పంటగా ప్రత్తి, వేరుశనగ, మిర్చి మరియు ఇతర కూరగాయ పంటలు పండించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్స్, సెక్రటరీ, హెచ్ఈఓ, ఏఈఓ, పతంజలి ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ , రైతులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం విమానాశ్రయం హౌస్‌ఫుల్

**విశాఖపట్నం (ఎన్ఏడీకూడలి):** విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాల రాకపోకలతో శుక్రవారం ట్రాఫిక్ నెలకొంది. సీఐఐ సదస్సు సందర్భంగా దేశ, విదేశాల నుంచి వివిధ కంపెనీల అధినేతలు, ప్రతినిధులు రావడంతో రద్దీ ఏర్పడింది. రోజూ దేశంలోని వివిధ నగరాల నుంచి వచ్చి వెళ్లే 60 విమానాలతో పాటు గురు, శుక్రవారాల్లో అదనంగా 20 నాన్‌షెడ్యూల్ ప్రైవేట్ చార్టెడ్ విమానాలు ఇక్కడికి చేరుకున్నాయి. ఇందులో 18 విమానాలు తిరిగి బయల్దేరగా.. ఇంకా రెండు విమానాలు రన్‌వేపై నైట్హాల్ట్‌లో ఉన్నట్లు విమానాశ్రయ డైరెక్టర్ పురుషోత్తం తెలిపారు. శనివారం సైతం ప్రైవేట్ విమానాలు వచ్చే అవకాశం ఉండటంతో తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రన్‌వేపై కొన్ని విమానాలకు పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో ఆరు చార్టెడ్ విమానాలను మళ్లించేందుకు రాజమహేంద్రవరం విమానాశ్రయాన్ని సంప్రదించారు. అయితే రెండు విమానాలు మాత్రమే అటు మళ్లించారు. గురు, శుక్రవారాల్లో ఈ రెండు విమానాలు తిరిగి వెళ్లిపోయాయని రాజమహేంద్రవరం విమానాశ్రయ వర్గాలు తెలిపాయి.

# రాజమౌళి ఇవ్వబోయే సర్ప్రైజు ఇవ్వనున్నడా?



ఇంకొన్ని గంటల్లో ఇండియాస్ బిగ్గెస్ట్, మోస్ట్ అవైటెడ్ మూవీకి సంబధించిన తొలి ప్రమోషనల్ ఈవెంట్ జరగబోతోంది. రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు నటిస్తున్న సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను రామోజీ ఫిలిం సిటీలో లాంచ్ చేయబోతున్నారు. ఐతే ఇందులో టైటిల్, ఫస్ట్ లుక్, గ్లింప్స్ లాంచ్ చేస్తారు అన్నది మీడియా అంచనా మాత్రమే. ఈ ఈవెంట్లో పంచుకోబోయే విశేషాలు ఏంటి అన్నది స్పష్టంగా టీం నుంచి ఏ సమాచారం లేదు. గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ అంటున్నారు తప్ప.. ఇందులో ఏం లాంచ్ చేయబోతున్నారు.. ఈ ఎ ె ం ట ్ క ు సంబంధించిన పూర్తి విశేషాలు ఏంటి అన్నది చెప్పడం లేదు. నేరుగా ఈవెంట్లోనే ప్రేక్షకులకు పెద్ద సర్ప్రైజ్ ఇవ్వబోతున్నారనే చర్చ జరుగుతోంది. మామూలుగా తన కొత్త సినిమా మొదలయ్యేటపుడు ప్రెస్ మీట్ పెట్టి విశేషాలను పంచుకోవడం రాజమౌళికి అలవాటు. కానీ మహేష్ సినిమా విషయంలో మాత్రం అలా చేయలేదు. సైలెంటుగా షూట్ మొదలుపెట్టేశాడు. కొన్ని నెలల పాటు దేశ విదేశాల్లో చిత్రీకరణ జరిపారు. ఏ వేదిక మీదా సినిమా గురించి విశేషాలు పంచుకోలేదు. ఇప్పుడు ఈ భారీ ఈవెంట్ ద్వారా స్పెషల్ కంటెంట్ రిలీజ్ చేయడానికి రెడీ అయ్యారు. ఈ ఈవెంట్‌కు వారం ముందు మొదలుపెట్టి విలన్ పృథ్వీరాజ్ సుకుమారన్, హీరోయిన్ ప్రియాంక చోప్రాల ఫస్ట్ లుక్స్, ఒక పాట రిలీజ్ చేశారు. ఇవి అభిమానులకు పెద్ద సర్ప్రైజులే. ఐతే నేరుగా సోషల్ మీడియాలో ఇంత కంటెంట్ ఇచ్చినపుడు.. జస్ట్ టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ లాంచ్ చేయడానికి ఇంత పెద్ద ఈవెంట్ చేస్తారా అన్నది డౌట్. ఈ ఈవెంట్ స్కేల్‌ను బట్టి చూస్తే వీటికి మించి స్పెషల్ కంటెంట్ ఏదో ఉంటుందనే అనుకుంటున్నారు. బహుశా పెద్ద టీజర్ లాంటిదే రిలీజ్ చేయొచ్చు. అలాగే సినిమా కోసం తాము చేసిన కసరత్తు గురించి.. సినిమా కాన్సెప్ట్ గురించి ఏమైనా కంటెంట్ రిలీజ్ చేయొచ్చు.



# మాస్ ఈజ్ బ్యాక్..

మరికొన్ని రోజుల్లో బాలకృష్ణ %-% బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న “అఖండ 2” నుంచి మొదటి ఆడియో సింగిల్ రిలీజ్ కానుంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్‌లో ఎక్సైట్మెంట్ ఎక్కడికో వెళ్లిపోయింది. అయితే ఇప్పటిదాకా యూనిట్ నుంచి పెద్దగా ప్రమోషనల్ కంటెంట్ రాలేదు. ఇప్పుడు ఆ నిశ్శబ్దాన్ని చెరిపేసే సాంగ్ వస్తోందట. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ సాంగ్ గురించి తెగ ఊరిస్తున్నాడు. “శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ కలిసి పాడిన ఈ పాటను వింటే నిద్రపట్టదట, ఆ ఎనర్జీ మనలో ప్రవహిస్తుందట. ఇది సాధారణ గీతం కాదు %-% ఇది శివుడి తాండవం!” అంటూ సోషల్ మీడియాలో ఫైర్ లెవెల్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. తమన్ నుంచి ఇలా వస్తే ఫ్యాన్స్ అంచనాలు ఆకాశాన్నంటడం సహజమే. ఇకపోతే, రిలీజ్ డేట్‌కు కేవలం మూడువారాలు (23 రోజులు) మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ తక్కువ టైమ్‌లోనే అఖండ 2 టీమ్ అన్నీ ఫినిష్ చేసి ప్రమోషన్స్‌ను రాకెట్ స్పీడ్‌లో పూర్తి చేయాల్సి ఉంది. ఎందుకంటే ఇది ప్యాన్ ఇండియా రిలీజ్. కేవలం తెలుగు కాకుండా హిందీ, తమిళం, కన్నడ, మలయాళం మార్కెట్లలో కూడా భారీగా బజ్ క్రియేట్ చేయాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాలో సినిమా గ్యాప్‌ను “చికిరి చికిరి” సాంగ్ తీర్చేసింది. ఆ పాటకు చరణ్ డాన్స్, ఏఆర్ రెహమాన్ వైబ్స్ కలిసిపోవడంతో నార్త్ నుంచి సౌత్ దాకా వైరల్ అయిపోయింది. ఇప్పుడు ఆ స్థాయిని అఖండ 2 తాండవం సాంగ్ అందుకోవాలి. తమన్ మాటల ప్రకారం పాట ఎక్స్‌ట్రా ఆర్డినరీగా ఉంటే, ఈ సినిమా ప్రమోషన్‌కు అదే స్టార్ట్‌పాయింట్ అవుతుంది. ఇక యూనిట్ లోపల టాక్ ప్రకారం %-% “సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది” అంటున్నారు. కానీ ఆ ఎమోషన్ పబ్లిక్ కి రీచ్ కావాలంటే, సరైన ఆల్బమ్, టీజర్, ట్రైలర్ చాలా కీలకం. అందుకే రాబోయే మూడు వారాల్లో బోయపాటి, బాలయ్య, తమన్ త్రయం అగ్నిదేవుడి వేగంతో పరిగెత్తబోతున్నారని టాక్. అదే సమయంలో బాలయ్య ఫ్యాన్స్ కూడా సోషల్ మీడియాలో గట్టిగా ఫుల్ స్వింగ్‌లో ఉన్నారు. “మాస్ ఈజ్ బ్యాక్” అంటూ పోస్టులు షేర్ చేస్తున్నారు. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ టీమ్ కూడా రిలీజ్ ముందురోజు ప్రీమియర్స్ ప్లాన్ చేస్తోందట. “ఓజీ” తరహాలో స్పెషల్ షోలు వేస్తే హైప్ ఇంకా రెట్టింపు అవుతుందని బోయపాటి టీమ్ భావిస్తోంది. కేజీఎఫ్, పుష్ప, బాహుబలి, కాంతార తరహాలో సీక్వెల్ మొదటి పార్ట్‌ను మించిపోయేలా హిట్టవ్వాలని ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. “అఖండ 2” అదే స్థాయిలో తాండవం చేస్తే, అది బాలయ్య కెరీర్‌లో కొత్త యుగం అవుతుంది!



## ఐబొమ్మ నిర్వాహకుడు అరెస్ట్..

టాలీవుడ్ నిర్మాతలకి కొన్నాళ్లుగా చుక్కలు చూపిస్తున్న వెబ్‌సైట్ ఐబొమ్మ. ముఖ్యంగా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని విచ్చలవిడిగా ఆన్‌లైన్‌లో తమ వెబ్‌సైట్‌లో పెట్టేస్తుంది ఐబొమ్మ. ఎన్నిసార్లు నిర్మాతలు దీనిపై ఫిర్యాదు చేసినా ఇప్పటివరకూ ఐబొమ్మ కీలక నిర్వాహకుల్ని మాత్రం పోలీసులు పట్టుకోలేకపోయారు. అయితే తాజాగా ఈ కేసులో బిగ్గెస్ట్ బ్రేక్ వచ్చింది. ఐబొమ్మ కీలక నిర్వాహకులు ఇమ్మడి రవిని తాజాగా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దమ్ముంటే పట్టుకోరా షెకావత్.. పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్”.. అనే డైలాగ్ పుష్ప 2లో ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. అయితే ఇదే రేంజ్‌లో తెలంగాణ పోలీసులకి గతంలో ఐబొమ్మ వార్నింగ్ ఇచ్చింది. మమ్మల్ని పట్టుకోవాలని చూస్తే మా దగ్గరున్న ఎంతోమంది సమాచారాన్ని లీక్ చేస్తామంటూ పోలీసులకే ఓపెన్ వార్నింగ్ ఇచ్చారు ఐబొమ్మ నిర్వాహకులు.అయితే ఈ వార్నింగ్‌ని అంతే సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ పోలీసులు అప్పటి నుంచి ఐబొమ్మ నిర్వాహకుల్ని పట్టుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తానికి ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. కూకట్‌పల్లిలో అతడ్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కరేబియన్ దీవుల్లో ఉంటూ ఐబొమ్మ వెబ్‌సైట్‌ని నిర్వహిస్తున్న రవి.. నిన్న ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పక్కా స్కెచ్‌తో రవిని అరెస్ట్ చేశారు. ఐబొమ్మ వెబ్‌సైట్ ద్వారా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని రవి ఆన్‌లైన్‌లో పెడుతున్నాడు. రవి తన భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. ఇక రవి అకౌంట్‌లో ఉన్న రూ.3 కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారట. తెలుగు సినీ నిర్మాతల ఫిర్యాదుతోనే ఈ అరెస్ట్ జరిగింది. దమ్ముంటే పట్టుకోవాలంటూ గతంలో పోలీసులకి కూడా రవి సవాల్ చేశాడు. ప్రస్తుతం సర్వర్లలో ఉన్న పైరసి కంటెంట్‌ని పోలీసులు చెక్ చేస్తున్నారు. గతంలో తమ వెబ్‌సైట్ ద్వారా పోలీసులకి ఐబొమ్మ నిర్వాహకులు వార్నింగ్ ఇచ్చారు. “సినీ ఇండస్ట్రీలో కొంతమంది మాపై పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

## ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో నటించనున్న ప్రభాస్

ప్యాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సినిమా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంత చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్ఆర్ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్ తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర సోర్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇదో యానిమేషన్ మూవీ అని, ప్రభాస్ లైవ్ గా నటించకపోవచ్చని, కేవలం తన పాత్రకు డబ్బింగ్ మాత్రమే చెబుతారని అంటున్నారు. ఇదింకా నిర్ధారణ కావాల్సి ఉంది. డాన్స్ మాస్టర్లు డైరెక్టర్లు కావడం కొత్త కాదు.లారెన్స్ రాఘవేంద్ర, ప్రభుదేవా బ్లాక్ బస్టర్లు సాధించారు. అమ్మ రాజశేఖర్ ఖాతాలోనూ సూపర్ హిట్ ఉంది. ప్రేమ్ రక్షిత్ కి వీళ్ళ నుంచి స్ఫూర్తి తీసుకుని ఉండొచ్చు.జనవరిలో రాజా సాబ్ విడుదల కాగానే ప్రభాస్ స్పిరిట్ లో బిజీ అయిపోతాడు. ఆ తర్వాత ఫౌజీ వేసవి లేదా దసరా పండక్కు ఉంటుంది. అటుపై కల్కి 2, సలార్ 2 శౌర్యంగపర్వం లైన్ లో ఉన్నాయి. ఇవి కాకుండా ప్రశాంత్ వర్మతో చేయాల్సిన సినిమా ఇంకా ఫైనల్ కావాలి. టాలీవుడ్ టాప్ స్టార్లలో ఎవరూ ఇన్నేసి సినిమాలతో బిజీగా లేరన్నది వాస్తవం. ఈ కాంబోకి పునాది రాజా సాబ్ షూటింగ్ లో పడిందట. గ్యాప్ లో ప్రేమ్ రక్షిత్ ఇచ్చిన నెరేషన్ ప్రభాస్ కి విపరీతంగా నచ్చేయడంతో ఎస్ చెప్పాడట. అభిమానులు మాత్రం టెన్షన్ పడుతున్నారు. ఈ టైంలో కొత్త దర్శకుడితో అంటే రిస్క్ అని వాళ్ళ ఫీలింగ్. హీరోనా కాదానేది తేలాల్సి ఉంది.



## ‘గ్లోబ్ ట్రోటర్’ ఈవెంట్ కోసం 6817 కి.మీ ప్రయాణం



రాజమౌళి మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న SSMB29 మూవీ గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌పై ప్రపంచవ్యాప్తంగా హైప్ నెలకొంది. ఈవెంట్ కోసం ఆస్ట్రేలియాలోని పెర్త్‌కు చెందిన అభిమాని సునీల్ ఆవుల ఏకంగా 6817 కిలోమీటర్లు దాటి హైదరాబాద్ చేరుకోవడం సంచలనం సృష్టించింది. 12 గంటల విమాన ప్రయాణం చేసి రామోజీ ఫిల్మ్ సిటీలోని ఈవెంట్‌కు చేరుకున్న అతన్ని నెటిజన్లు అభినందిస్తున్నారు. కార్తికేయ కూడా “ఒక్క తెలుగోడు మాత్రమే ఫీల్ అయ్యే ఎమోషన్” అంటూ స్పందించాడు.టాలీవుడ్ మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆడియెన్స్ దృష్టి ఇప్పుడు ఒక్క చోటే ఉంది. అదే గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్. రాజమౌళి మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న SSMB29 (వర్కింగ్ టైటిల్) సినిమా కారణంగా ఈవెంట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. బాహుబలి, ఆర్ఆర్ఆర్‌తో గ్లోబల్ మార్కెట్‌లో దుమ్ముదులిపిన రాజమౌళి ఈసారి మహేశ్‌తో కలిసి హాలీవుడ్ రేంజ్‌లో సినిమా చేస్తున్నాడన్న టాక్ నెట్టింట మార్మోగుతోంది. ఈరోజు రామోజీ ఫిల్మ్ సిటీలో సాయంత్రం జరగనున్న ఈవెంట్‌లో టైటిల్, స్పెషల్ విజువల్స్, మహేశ్ లుక్ రిలీజ్ కానుండటంతో అభిమానుల్లో భారీ ఎక్సైట్మెంట్ కనిపిస్తోంది.ఈ ఈవెంట్ కోసం అభిమానులు ఎంతగా ఎదురుచూస్తున్నారో చెప్పడానికి ఒక ఉదాహరణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## బలవంతంగా సీన్స్ చేయించారు

టాలీవుడ్ నటి చాందిని చౌదరి కెరీర్ ప్రారంభంలో ఒక సినిమా యూనిట్ తనపై ఇంటిమేట్ సీన్ చేయాలని బలవంతం చేసిన అనుభవాన్ని బయట పెట్టింది. కథ చెప్పేటప్పుడు కిస్ సీన్ చెప్పలేదని, షూటింగ్‌కు వెళ్లాక ఒక్కసారిగా ఒత్తిడి తెచ్చారని ఆమె తెలిపింది. ‘అర్జున్ రెడ్డి’ హిట్ కావడంతో అలాంటి సీన్ పెడితే సినిమాకు హైప్ వస్తుందని టీమ్ చెప్పిందట. చేయకపోతే అన్‌ప్రొఫెషనల్‌గా భావిస్తారనే భయం కూడా పెట్టారట. అదృష్టంగా హీరో ఆ సీన్ చేయనని ముందే చెప్పడంతో తనకు రిలీఫ్ దొరికిందని చెప్పింది. నటి కన్సెంట్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని నెటిజన్లు ఆమెకు మద్దతు ఇస్తున్నారు.షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమ్ తెచ్చుకుని సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అచ్చ తెలుగు అమ్మాయి చాందినీ చౌదరి . 2013లో వచ్చిన ‘మధురం’ షార్ట్ ఫిల్మ్‌లో ఆమె నటన చూసిన ముళ్లపూడి వరా, కె.రాఘవేంద్రరావు ‘కుందనపు బొమ్మ’ అనే మూవీలో అవకావమిచ్చారు. కొన్ని కారణాల వల్ల ఆ సినిమా ఆలస్యమై 2015 జనవరిలో ప్రారంభమైంది. దీంతో అదే ఏడాది ‘కేటుగాడు’ చిత్రంతో టాలీవుడ్‌కి హీరోయిన్‌గా పరిచయమైంది. అంతకుముందు ఆమె లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాల్లో చిన్న పాత్రలు పోషించింది.





## రాజమౌళి నుంచి చాలా నేర్చుకుంటున్నా

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 గురించిన ప్రతి అప్‌డేట్ వెబ్‌లో హాట్ టాపిక్‌గా మారిపోతోంది. ఈ చిత్రం కేవలం టాలీవుడ్‌కే కాదు, ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలుస్తుందనే అంచనాలు మొదటి రోజు నుంచే ఏర్పడ్డాయి.తాజా సమాచారం ప్రకారం, నవంబర్ 15వ తేదీ సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ నుంచి ఈ చిత్రానికి సంబంధించిన గ్రాండ్ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను అతి ఘనంగా నిర్వహించనున్నారు మేకర్స్. ఈ వేడుకకు దేశం నలుమూలల నుండి అభిమానులు హాజరుకానుండగా, సుమారు 50,000 మందికి పైగా ప్రేక్షకులు ప్రత్యక్షంగా పాల్గొననున్నారని అంచనా. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో అందరికీ చేరవేయడం కోసం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లు జియో సినిమా మరియు హాట్‌స్టార్‌లు ఈ ప్రత్యక్ష ప్రసార హక్కులను సొంతం చేసుకున్నాయి. రామోజీ ఫిల్మ్ సిటీ మొత్తం ఈవెంట్ కోసం ప్రత్యేకంగా అలంకరించబడుతున్నదని, దేశంలోనే అతి పెద్ద ప్రీ-టీజర్ లాంచ్ ఈవెంట్‌గా నిలవబోతోందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.తాజాగా ప్రియాంక చోప్రా తన అభిమానులతో “ఆస్క్ మీ ఎనీథింగ్” సెషన్‌లో పాల్గొని, కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది. ముఖ్యంగా దర్శకుడు రాజమౌళి గారితో పనిచేయడం తన కెరీర్‌లో ఒక గొప్ప అనుభవమని చెప్పిన ఆమె, ఆయన సహకారంతో తాను తెలుగు భాషను చాలా క్లియర్‌గా మాట్లాడగలుగుతున్నానని ఆనందం వ్యక్తం చేసింది.తెలుగు తన మాతృభాష కాకపోయినా, తన డైలాగ్స్ తానే చెప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నానని, రాజమౌళి గారి పర్యవేక్షణలో తాను చాలా నేర్చుకుంటున్నానని ప్రియాంక తెలిపారు. ఆమె మాటల్లో, “రాజమౌళి సర్ ఒక విజనరీ. ఆయన సెట్‌లో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరు ఆయన చెప్పిన మాటకు ప్రాధాన్యత ఇస్తారు. ఆయన అనుమతి లేకుండా ఎవరూ సినిమాలోని ఒక్క సీన్ గురించీ బయటకు చెప్పరు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.